క్రీస్తు ప్రేమను కలిగి జీవించాలి : చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ

నవతెలంగాణ-వర్ధన్నపేట



ప్రతి ఒక్కరు క్రీస్తు ప్రేమను కలిగి జీవించాలని చైర్‌పర్సన్ అన్నారు శుక్రవారం పేట మున్సిపల్ కార్యాలయంలో మినీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ జోనా, పాస్టర్లు ఇమ్మడి ఆంధ్రయ్య, తిమోతిలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ అరుణ మాట్లాడుతూ ప్రేమమూర్తి, కరుణామయుడు ఏసుక్రీస్తు భావంజాలంతో జీవించాలన్నారు. మనల్ని మనం ప్రేమించుకోవడంతో పాటుగా తోటి వారికి సైతం ప్రేమతో చూపాలని ఏసు సూచించారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సమ్మెట సుధీర్, తోటకూరి రాజమణి, కొండేటి అనిత సత్యం, మంచాల రామకృష్ణ, తుమ్మల రవీందర్, పూజారి సుజాత రఘు, పాలకుర్తి సుజాతసారంగపాణి, కోదాటి పద్మాదేవేందర్‌రావు, మున్సిపల్ అధికారులు మేనేజర్ కొలిపాక కిరణ్‌కుమార్, ఆర్‌ఐ గోక శ్రవణ్‌కుమార్, ఎస్‌ఐ ఐలయ్య, మురళీ, అశోక్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మట్టెవాడ

ట్రాఫిక్ పోలీసుల చేత డ్రంక్ అండ్ డ్రైవ్ లో, లైసెన్స్ లేకుండా మైనర్ డ్రైవింగ్ కేసులలో పట్టుబడి వాహనాలు సీజ్ చేయబడిన వారు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ట్రాఫిక్ సిఐ పి.వెంకన్న తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు సీజ్ చేయబడిన తమ వాహనాలకు డిసెంబర్ 26 నుండి 30 శనివారం వరకు హన్మకొండ రెండవ తరగతి కోర్టులో 'లోక్ అదాలత్' ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ లోక్ ఆధారాలతో ఏమైనా కేసులు ఉంటే, కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులు పూర్తిగా క్లోజ్ చేయబడతాయన్నారు. లోక్ అదాలత్ కు వచ్చే ముందు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఉన్న వారు ఆధార్ కార్డ్ జిరాక్స్, వెహికల్ డాకుమెంట్స్ తో రావాలని, డ్రైవింగ్ లైసెన్సు కేసులు ఉన్నవారు, ఆధార్ కార్డ్ మీ సేవ లో లైసెన్సు కొరకు దరఖాస్తు చేసుకున్న రశీదు తీసుకుని రావాలనీ, మైనర్ డ్రైవింగ్ కేసులకు సంబంధించిన కేసులు ఉన్నవారు బర్త్ సర్టిఫికెట్, లేక ఎస్ఎస్‌సీ మెమో మొదలైనవి తీసుకుని రావాలన్నారు. ఈ లోక్‌అదాలత్‌లో తక్కువ జరిమానాతో కేసు క్లోజ్ చేసుకోవచ్చునీ, కాబట్టి ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు ప్రజలకు సూచించారు.

మంత్రిని కలిసిన కమీషనర్, అదనపు కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్



రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన మంత్రి కొండా సురేఖను హైదరాబాద్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి జీడబ్ల్యూ ఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా, జిల్లా ఆదనవు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖేడే శుభాకాంక్షలు తెలిపారు.

జేఎన్-1 ఎదుర్కొనేందుకు సిద్ధం

- ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్

నవతెలంగాణ-మట్టెవాడ



కరోనా కొత్త వేరియంట్ ను ఎదుర్కొనేందుకు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది, ఔషధాలు, వెంటిలేటర్లు సర్వంసిద్ధంగా ఉన్నాయని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.చంద్రశేఖర్ తెలిపారు. దేశవ్యాప్తంగా కోవిడ్ కేసులు నమోదు అవుతున్న రీత్యా రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం అలర్ట్ చేసిన నేపథ్యంలో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో కరోనా కొత్త వేరియంట్ ను ఎదుర్కోవడం పై శుక్రవారం ఎంజీఎంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా మొదటి ,రెండవ వెవ్ లను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ఎదుర్కొని ప్రాణాలకు తెగించి వైద్యులు, సిబ్బంది ప్రజల ప్రాణాలను కాపాడారని గుర్తు చేశారు. ప్రస్తుతం వినిపిస్తున్న కొత్త వేరియంట్ జేఎన్-1 ను ఎదుర్కొనేందుకు కూడా సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని 1200 పైచిలుకు కరోనా రోగులు ఆసుపత్రికి వచ్చిన వైద్యం అందించే సదుపాయాలు ఉన్నాయని సరిపడంత ఆక్సిజన్ ఉందని, ఔషధాలు సరిపడినన్ని ఉన్నాయన్నారు. ప్రజలు కోవిడ్ పై జాగ్రత్తగా ఉంటే సరిపోతుందని ప్రజలు మాస్క్ ధరించి సామాజిక దూరం పాటించాలని సూచించారు. ఆయనతో పాటు ఆర్ ఎమ్ ఓ డాక్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

బాక్సింగ్ పోటీల్లో కివి విద్యార్థులకు పతకాలు



నవతెలంగాణ-మట్టెవాడ

రాష్ట్రస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో కరీమా బాద్ ప్రాంతానికి చెందిన కివి పబ్లిక్ స్కూల్ విద్యా ర్థులు ఉత్తమప్రదర్శన ప్రద ర్శించి బంగారు, వెండిపతకాలు సాధించారు. హనుమకొండ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలోనిర్వహించిన రాష్ట్రస్థా యి పోటీల్లో పాయింట్ ఫైట్ విభాగంలో నిక్లేశ్వర్, సాయి చరణ్, శ్రీరామ్ భరత్‌వాజ్, ఎస్.వరుణ్, ఆకాష్‌లు బంగారు, వెండి పతకాలు సాధించగా, మ్యూజికల్ ఫామ్ విభాగంలో జి.రిశ్విత్, ఎండి.సోనామ్, కె.విష్ణు, ఎం.యోజీత్, ఎస్.విగ్నేష్, సంజయ్ భరత్‌వాజ్,ఎస్.అశ్విక్ సాయిలు బంగారు, వెండి పతకాలు సాధించి శుక్రవారం పాఠశాలకు తిరి గి వచ్చిన సందర్భంగా కివి పబ్లిక్ స్కూల్ హెచ్‌ఎం దాసి సతీష్‌మూర్తి, అన్నదేవర ప్రవీణ్ కుమార్, కోచ్ బండారి సంతోష్,ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

మత్తడిని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రం లోని పోలకమ్మ చెరువు మత్తడిని కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు జెసిబి ద్వారా మత్తడిని పలగొట్టి నీరును వృథా చేస్తున్నారు. జెసిపి తోపాటు డ్రిల్లర్ సాయం తో గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసినారని సంబంధిత అధికారులు నిందితులను గుర్తించి తగిన చర్యలు తీసుకొని వారిపై కేసు నమోదు చేసి విచారణ జరిపించి వారిపై కఠినచర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు,గ్రామ ప్రజలు కోరుతున్నారు.

కనకదుర్గ ఆలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం

కాశిబుగ్గ : నగరంలో వెంకట్రామ జంక్షన్ సమీపంలోని కనకదుర్గ దేవాలయంలో శుక్రవారం శరత్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆలయ కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాష్ మాట్లాడుతూ మానవ అవయవాలలో కళ్ళు ప్రధానమైనవని అన్నారు. శరత్ హాస్పిటల్ వారు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం పట్ల కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పేరబోయిన మల్లయ్య, ఇందూరి అంశాల్, నవీన్, అజయ్, వెంకటేశ్వర్లు, సర్వారియ, సురేష్, పప్పు, వేణు, శేఖర్, ప్రభాకర్, జగన్నాథ చారి, రామకష్ణ, శారద, అర్చకులు గంప శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

త్రినగరిలో ప్రారంభమైన క్రిస్మస్ సంబరాలు

- ముస్తాబైన చర్చ్‌లు.. కేరల్స్‌తో సందడి





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రముఖ చర్చిలలో క్రిస్మస్ సంబురాలు ప్రారంభమయ్యాయి. హన్మకొండ జిల్లాలోని వరంగల్ క్యాథలిక్ డయసీస్ కేంద్రమైన కాజీపేట ఫాతిమా కేథిడ్రల్ చర్చి, డోర్నకల్ సిఎస్‌ఐ డయాసిస్ కేంద్రమైన డోర్నకల్‌లోని సిఎస్‌ఐ ఎపిఫనీ చర్చి, హన్మకొండలోని సెంటినరీ బాప్టిస్టు చర్చి, వరంగల్ సెంటినరీ బాప్టిస్టు చర్చిలతోపాటు వరంగల్ త్రినగరాల్లోని క్యాథలిక్, ప్రొటెస్టెంట్ చర్చిలన్నీ విద్యుత్ వెలుగులతో శోభాయమానంగా తీర్చిదిద్దడంతో క్రిస్మస్ వాతావరణం వెల్లివిరుస్తుంది. నగరంలోని షాపింగ్ మాల్స్ అన్నీ స్టార్స్, క్రిస్మస్‌ట్రీలు, సాంటాక్లాస్‌ల అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగానిలిచాయి. ఇప్పటికే దాదాపు కేరల్స్ (పాటల ప్రదర్శనలు)ను ముగించారు. ప్రతి క్రైస్తవ కుటుంబాన్ని సందర్శించి క్రీస్తు సందేశాన్ని ఇస్తూ పాటలు పాడుతూ ఆనందంగా క్రైస్తవులు కేరల్స్‌ను నిర్వహిస్తారు. ఇప్పటికే బేకరీలలో క్రిస్మస్ కేకుల తయారీ పెద్ద ఎత్తున చేస్తున్నారు. ప్రత్యేక ఆఫర్లతో అమ్మకాలకు సిద్ధమవుతున్నారు. మరోవైపు షాపింగ్ మాల్స్‌లోనూ క్రిస్మస్‌ఆఫర్స్‌తో దుస్తుల అమ్మకాలు జరుగుతున్నాయి. ఇదిలావుంటే ఫాతిమా కేథిడ్రల్ చర్చిలో ఈనెల 24వ తేదీన అర్ధరాత్రి క్రిస్మస్ దివ్యబలిపూజను బిషప్ డాక్టర్ ఉడుమల బాల సమర్పించి, క్రిస్మస్ సందేశాన్ని ఇవ్వనున్నారు. ప్రొటెస్టాంట్ చర్చిలలో ఈనెల 25వ తేదీన వేకువ జాము నుండి క్రిస్మస్ ప్రార్ధనలు ప్రారంభం కానున్నాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్రిస్మస్ పర్వదినాన్ని అత్యంత ప్రార్ధనాయుతంగా జరుపుకోవడానికి క్రైస్తవులు సన్నద్ధమవుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అటు క్యాథలిక్, ఇటు ప్రొటెస్టెంట్‌లకు చెందిన సిఎస్‌ఐ డయసీస్‌లకు కేంద్రంగా వుండడం విశేషం. వరంగల్ క్యాథలిక్ డయసీస్‌కు ఫాతిమా నగర్ కేంద్రంగా వుండగా, చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా (సిఎస్‌ఐ) డోర్నకల్ డయసీస్ మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్ కేంద్రంగా వుంది. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్రైస్తవులు క్రిస్మస్ పర్వదినాన్ని ప్రార్ధనాయుతంగా ఘనంగా నిర్వహించుకుంటారు. ఈ రెండు డయసీస్‌లే కాకుండా ఉమ్మడి వరంగల్‌లో బాప్టిస్టు, పెంతెకోస్తు, ఇతర మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో చర్చిలున్నాయి. గత 15 రోజులుగా ఈ చర్చిల ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ ప్రార్ధనలు జరిగాయి.

యునైటెడ్ మెగా క్రిస్మస్ వేడుకలు

క్యాథలిక్, ప్రొటెస్టెంట్, ఇతర మినిస్ట్రీల ఆధ్వర్యంలో ప్రతి ఏడాది యునైటెడ్ మెగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం జరుగుతుంది. వరంగల్ క్యాథలిక్ బిషప్ డాక్టర్ ఉడుమల బాల ప్రారంభించిన ఈ వేడుకలు పది వసంతాలు ముగించుకొని, ఈ ఏడాది పదకొండవ వసంతంలోకి అడుగిడడం విశేషం. డిసెంబర్ 17న ఈ వేడుకలు ఫాతి మా కేథిడ్రల్ చర్చి ప్రాంగణంలో వేడుకల చైర్మన్, ఎక్లేషియా మినిస్ట్రీస్ బిషప్ డేనియల్ కళ్యాణపు, వరంగల్ క్యాథలిక్ బిషప్ డాక్టర్ ఉడుమల బాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాటలు, క్విజ్, డ్యాన్స్, ఉపన్యాసం తదితర పోటీలను సైతం నిర్వహించి విజేతలకు బహుమతులను అందచేశారు. త్రినగరాల్లోని చాలా చర్చిలయువతీ, యువకులు ఈ పోటీలలో పాల్గొని విజయ వంతం చేశారు.

ముగిసిన క్రిస్మస్ క్యారల్స్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్యాథలిక్, ప్రొటెస్టెంట్ సంఘాల ఫాదర్లు, పాస్టర్లు, సంఘ పెద్దలు, యువతీ, యువకులు క్రిస్మస్ పర్వదినాన్ని భక్తియుతంగా ఆహ్లాదకరం గా జరుపుకోవడానికి ముందస్తుగా గత పది రోజులుగా క్రిస్మస్ క్యారల్స్‌ను నిర్వహించారు. ప్రతి క్రైస్తవ కుటుంబాన్ని సందర్శించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా పాటలు పాడుతూ, వాక్యం పఠిస్తూ ప్రార్ధనలు చేస్తూ క్రైస్తవులను పండుగకు సన్నద్ధం చేశారు. ఇందులో సాంటాక్లాజ్ (క్రిస్మస్ తాత) ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

డిసెంబర్ తొలివారం నుండే వివిధ చర్చిలలోనే కాకుండా, వివిధ సంస్థలు, పాఠశాలలు, కాలేజీలు, ప్రభుత్వ శాఖలు ప్రీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించాయి. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపి పండుగను ఘనంగా జరుపుకోవడానికి సన్నద్ధం చేయడం ప్రీ క్రిస్మస్ ముఖ్య ఉద్దేశం. క్రమక్రమంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు పెద్ద ఎత్తున జరుపుకోవడం పరిపాటిగా మారింది.

24న అర్ధరాత్రి క్రిస్మస్ వేడుకలు ప్రారంభం

ఈనెల 24న అర్ధరాత్రి 11.00 గంటలకు వరంగల్ క్యాథలిక్ డయసీస్‌కు కేంద్రమైన ఫాతిమా కేథిడ్రల్ చర్చి ప్రాంగణంలో బిషప్ డాక్టర్ ఉడుమల బాల క్రిస్మస్ పూజను సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్యాథలిక్‌లకు పండుగ శుభాకాంక్షలు తెలుపనున్నారు. 25వ తేదీ ఉదయం 8.30 గంటలకు ఫాతిమా చర్చిలో మరో పూజ నిర్వహించనున్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి : కలెక్టర్

- ఏషియన్ పారా గోల్డ్‌మెడలిస్టు జీవంజీ దీప్తి అందరికీ ఆదర్శం



నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాల్లో రాణించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మండలంలోని కల్లెడ ఆర్డీఎఫ్ వనితా అచ్యుత పాయ్ జూనియర్ కళాశాలలో శుక్రవారం పూర్వ విద్యార్థిని ఏషియన్ పారా గోల్డ్ మెడలిస్ట్ జీవంజీ దీప్తి సన్మాన సభకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జీ వంజి దీప్తి విజయం పట్ల కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, ప్రధానంగా కోచ్ లు, ప్రోత్సహించిన ఆమె తల్లిదండ్రుల పాత్రఎంతో ఉందని ప్రత్యేకంగా వారికి నా హదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు. దీప్తి ఇంకా ఇంకా మరెన్నో పోటీల్లో పాల్గొని భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి కన్న తల్లిదండ్రులు, ఊరికి,కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని,అలాగే దేశం గర్వించేలా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అలాగే ప్రతీ విద్యార్థిని దీప్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా దీప్తిని, ఆమె తల్లి దండ్రులను సన్మానించారు. అనంతరం కళా శాలలో విద్యార్థులు నిర్వహించిన ఆర్చరీ ఆటలను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో ఆర్‌డిఎఫ్ కళా శాల ప్రిన్సిపాల్ ఆడేపు జనార్ధన్, హెచ్‌ఎం అశోకచారి, ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్, ఎంపీఓ పాక శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది కస్న నాయక్, పాఠశాల, కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా గణితశాస్త్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ సబ్జెక్ట్ లకి సంబంధించిన ఎగ్జిబిట్ లను ఆమె పరిశీలించి వారిని అభినందించారు. అనంతరం పాఠశాల రికార్డులు,తరగతి గదులను,పాఠశాల ఆవరణను పరిశీలించారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా? మెనూ ప్రకారం భోజనం అందుతుందా? అని నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. సమ్మయ్య, ఉపాధ్యాయులు జ్యోత్స్న, సంధ్యారాణి, భధ్రిన్, శరత్ బాబు, వెన్నెల, స్వాతి, సుమలత, ఝాన్సీ, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

భద్రకాళి బండ్ ప్రాంతాన్ని రెసిడెన్సియల్ జోన్‌గా ప్రకటించాలి



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ పర్యావరణ అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖని భద్రకాళి ట్యాంక్ బండ్ ఏరియా అభివద్ధి కమిటీ అధ్యక్షులు మర్రి రవీందర్ జూబ్లీహిల్స్ నివాసంలో శనివారం కలిసి పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం 28వ డివిజన్‌లో ఉన్న బొందివాగు నాలా సమస్య పై వివరించారు. వరదలు వచ్చినప్పుడు బొంది వాగు నాలా పొంగి 28 వ డివిజన్ లోని అనేక కాలనీలు మునిగి ప్రజలు నిరాశ్రయులు కావడమే గాక నిత్యావసర వస్తువులు పలుఆస్తులు కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి సురేఖ మాట్లాడుతూ తమ ప్రభుత్వం నాలా పనులు త్వరలో చేస్తుందని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి రియాజ్, కన్నోజు జలందర్, వలబోజు శ్రీనాద్, తదితరులు ఉన్నారు.

భూమి ఆక్రమణలపై విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-నర్సంపేట



పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డులోని సర్వే నెంబర్ 121లోని ప్రభుత్వ భూమి ఆక్రమణలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ గద్దల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో నయాబ్ తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ భూమి లో కొందరు రాత్రి వేళలో మొరం పోసి చదును చేసి ఆక్రమించేందుకు ప్ర యత్నించారని తెలిపారు. అంబేద్కర్ భవనానికి కేటాయించిన ఇట్టి స్థలాన్ని కొందరు అక్రమించడంపై విచారణ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రసిటీ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్రమణను అరికట్టకపోతే ఉద్యమాలు చేపట్టా ల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో దళితసంఘాల జేఏసీ కో-కన్వీనర్ గుంటి వీరప్రకాష్, ప్రణయదీప్, తడుగుల విజయ్, ఇమ్మడి లల్లి పాల్గొన్నారు.

ప్రధాని మోడీ నిరంకుశ పాలనపై నిరసనలు





నవతెలంగాణ-నర్సంపేట

ప్రధాని మోడీ నిరంకుశ పాలన కొనసాగిస్తూ ప్రతిపక్షాల గొంతును అణిచివేస్తున్నాడని కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ తక్కెళ్లపెల్లి రవీందర్‌రావు అన్నారు. శుక్రవారం తెలంగాణ అమరవీరుల స్తూపం ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ దేశ ప్రజలు పవిత్ర దేవాలయంగా భావిస్తున్న పార్లమెంట్‌లోకి అగంతకులు వచ్చి నిరసన తెలపడం భద్రత వైఫల్యానికి నిదర్శనమన్నారు. భద్రతా వైఫలాన్ని పార్లమెంట్‌లో చర్చిండానికి ఇండియా కూటమీ ప్రయత్నిస్తే బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో మునుపెన్నడూ లేని విధంగా 143 మంది ఎంపీలను బహిష్కరించి నిరంకుశంగా వ్యవహరించిందని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే బాధ్యత ప్రతిపక్షాలకు ఉంటుందని, భారత దేశ కీర్తి ప్రతిప్రతిష్టలకు నిలయమైన పార్లమెంట్ భవనానికి రక్షణ లేకపోవడం విచారకరమన్నారు. వెంటనే మోడీ ప్రభుత్వం తన నిరంకుశ విధానాలను వీడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు బత్తిని రాజేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, కౌన్సిలర్‌లు ఎలకంటి విజయ్ కుమార్, నాయకులు చింతల సాంబరెడ్డి, కాట ప్రభాకర్, ఎర్ర యాకూబ్ రెడ్డి, చిలువేరు రజినీభారతి, మాదాసి రవి, మహిళ కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు నూనె పద్మ, అధికార ప్రతినిధి గుంటి వీరప్రకాష్, గాజుల రమేష్, ఆడెపు రమాదేవి, పంబి వంశీ,వేముల సారంగం, కొంకిస మధన్, మోటం రవి తదితరులు పాల్గొన్నారు.

సస్పెండ్ చేసిన పార్లమెంటు సభ్యులపై నిషేధం ఎత్తివేయాలి

మట్టెవాడ : ఈనెల 13వ తేదీన పార్లమెంట్లో జరిగిన ఘటనపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని దోషులను శిక్షించాలని సభలో చర్చ కు అనుమతించాలని కోరిన143 ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను, నిరవధికంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయాలని వామపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం సిపిఐ , న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో వరంగల్ అండర్ బ్రిడ్జి బస్టాండ్‌సెంటర్లో ఆ పార్టీల నాయకులు కార్యకర్తలు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నాలో కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేక నియంతత్వ విధానాలపై నిరసన తెలియజేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం పార్లమెంట్ సభ్యులపై ఉన్న నిషేధం ఎత్తివేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, ఐఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు ఆరెల్లి కష్ణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె బాషఉమియా, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లాదెళ్ల శరత్, పి వై ఎల్ జిల్లా నాయకులు హరిబాబు, ఎండి యాకూబ్, మస్క సుధీర్, ఇనుముల కష్ణ, సుప్రియ, స్వర్ణలత కుమార్, సుద్దాల వీరయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-మట్టెవాడ



లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో డాక్టర్ కాజీపేట వెంకట రమణ హెచ్చరించారు. గర్భస్థ పూ ర్వ గర్భ లింగ నిర్ధారణ పరీక్షల చట్టం 1994 పైన జిల్లాస్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో, డయాగ్నస్టిక్ సెంటర్లో, ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలకు సహకరించిన, నిర్వహించిన ప్రోత్సహించిన వారి పైన పి సి పి ఎన్ టి టి యాక్ట్ ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని తెలుపారు. మండల స్థాయి గ్రామస్థాయిలో పి సి పి ఎన్ డి టి ఆక్ట్ పైన అవగాహన కల్పించాలని అందులో భాగంగా మండల స్థాయిలో ఒక బందంగా ఎమ్మార్వో ఎంపీడీవో, సిడిపిఓ ,వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బంది ద్వారా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పద్మశ్రీ, డాక్టర్ ఐ.ప్రకాష్‌రావు, డిప్యూటీ డి ఎంహెచ్‌ఓ రేవతి, జిల్లా లీగల్ సెల్ అథారిటీ డాక్టర్ నరసింహస్వామి, మండల పరుశరాములు, డిప్యూటీ డెమోలు అనిల్‌కుమార్, నవీన్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెస్ టోర్నమెంట్‌కు దేవిక ఎంపిక

నవతెలంగాణ-సంగెం



రామచంద్రపురం గ్రామానికి చెందిన బోగోజు శ్రవణ్, రాజశ్రీ దంపతుల కుమార్తె దేవిక ఈ నెల 26 నుండి 30వ తేదీ వరకు చెన్నైలో జరిగే ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ చెస్ టోర్నమెంట్‌కు కాకతీయ యూనివర్సిటీ జట్టుకు ఎంపికైంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జయశ్రీ దిలీప్ కుమార్, ఎంపీటీసీ రజిత రాజు,ఉప సర్పంచ్ మనోజ్ కుమార్, వార్డు మెంబర్స్,గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ ఆఫీసులో దేవికను అభినందిస్తూ చెస్‌లో ఉన్నత శిఖరాలకు వెళ్లాలని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అభినందించి సన్మానించి .కోచ్ నారాయణని అభినందించారు.

ఏకశిలలో ప్రీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రెడ్డి కాలనీలోని ఏకశిలా కాన్సెప్ట్ స్కూల్‌లో ప్రీ క్రిస్మస్ సెలెబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ సందర్భం గా ఏకశిల విద్యాసంస్థల ఛైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ దేశంలో అన్నీ మతాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియచేయాలనే ఉద్దేశ్యంతో తమ పాఠశాలలో ప్రతి పండుగను నిర్వహిస్తునట్లు తెలిపారు.మతాలు వేరైన సోదరబావంతో కలిసి మెలసి మెలగాలని సూచించారు. నేటి తరానికి క్రీస్తు భోధనలు అనుసరణీయం అన్నారు.

పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు కలిసి యేసుక్రీస్తు పుట్టిన ప్రదేశంగా గడ్డితో పాకను నిర్మించి,యేసు ప్రతిమను, క్రిస్మస్ ట్రీ ని పెట్టి ప్రార్థనలు చేశారు. ప్రీ ప్రైమరీ పిల్లలు ఏంజెల్స్ , క్రిస్మస్ తాత వేషదారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్నా రెడ్డి,ఉపాధ్యాయులు శోభ,పావని,సుమ,హరినాథ్ ,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వికాస్ మాస్టర్‌జీ హైస్కూల్లో ఘనంగా మ్యాథమెటిక్స్ డే వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వికాస్ మాస్టర్ జి హై స్కూల్ నందు మ్యాథామేటిక్స్ డే ను శుక్రవారం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా గా వికాస్ మాస్టర్ జి హై స్కూల్ ప్రిన్సిపాల్ రాగి వాణి గారు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జన్మ దినాన్ని మాథ్స్ డే నిర్వ హించుకుంటున్నం అని, నిత్య జీవితంలో గణిత శాస్త్రమునకు ఎంతో ప్రాముఖ్యత ఉంది అని గణితంను క్షుణ్ణంగా అవగాహన చేసుకుని అభ్యసన చేస్తే జీవితంలో మంచిస్థాయికి ఎదుగుతారు అని విద్యార్థులకు దిశానిర్దేశనం చేశారు. విద్యార్థుల ఎగ్జిబిట్లు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కక్కర్ల నాగరాజు, గణిత అధ్యాపకులు వీర హనుమాన్, వాసవి, క్రాంతి, సంధ్యారాణి, భోధన, బోధనేతర బృందం పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా నిలుస్తా

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి



నవతెలంగాణ-పరకాల

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచి కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణంతో పాటు పరకాల, దామెర మండలాల కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని అన్ని మండలాల, గ్రామాలు అభివృద్ధికి నోచుకోకపోవడం మన దురదృష్టకరమన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పార్టీ అని ప్రజలకు అందుబాటులో ఉండి అభివద్ధి ధ్యేయంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తూ ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుడి, కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకొని అభివృద్ధి చేసే బాధ్యత తమదేనన్నారు .వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించేలా బూత్ స్థాయిల నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం బూత్‌ల వారిగా కాంగ్రెస్ పార్టీ విజయానికి కారకులైన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు దొమ్మటి సాంబయ్య, కొయ్యడ శ్రీనివాస్, కటుకూరి దేవేందర్ రెడ్డి , కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, రామ్మూర్తి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిట్‌లో అవగాహన సదస్సు



నవతెలంగాణ-కాజీపేట

జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ నందు హైడ్రాలిక్స్, వాటర్ రిసోర్సెస్, రివర్ అండ్ కోస్టల్ ఇంజినీరింగ్ హైడ్రో 2023 ఇంటర్నేషనల్ 28వ ఎడిషన్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ నిట్ ఆవరణలోని అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సు ప్రొఫెసర్ ఎన్‌వీ.ఉమామహేష్ అధ్యక్షత నిర్వహించగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పరిశోధకులు సదస్సులో మూడు రోజులపాటు పాల్గొననున్నారు. మొదటి రోజు కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ మనీష్ పాండే సదస్సుకు సంబంధించిన వివరాలను తెలిపారు, మూడు రోజుల్లో 38 సెషన్‌లలో 400 పేపర్ల ప్రదర్శన ఇవ్వనున్నారు, హైడ్రాలిక్స్, నీటి వనరులు, నది తీరప్రాంతల పై ఇంజినీరింగ్ కీలకమైన డొమైన్‌లలో ఆవిష్కరణ, సహకారాన్ని పెంపొందించడం లక్ష్యంగా సదస్సు నిర్వహించడం జరిగింది, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ హైడ్రోఎన్విరాన్‌మెంట్ ఇంజినీరింగ్ అండ్ రీసెర్చ్ ప్రెసిడెంట్ ప్రొ.ఫిలిప్ గోర్బ్సవిల్లే హాజరయ్యారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ నీటి వనరులను సాంద్రతను కాపాడడం, వరల్డ్ ఉపయోగించుకొని నూతన ఆవిష్కరణను తయారు చేయడం లక్ష్యంగా అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకోవడం జరిగిందన్నారు, అనంతరం పూణే సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్ఎస్.కంకర, ధార్వాడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ విఆర్.దేశాయ్ హాజరై సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, డీన్ ఆర్ అండ్ సీ ఎన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ వీటీ సోమశేఖర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట మండలం మడికొండ పోలీస్ స్టేషన్ నందు హెడ్ కాని స్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జయరాజు ప్రతి నెల ప్రతి పండుగకు ఒక పేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులను అంది స్తుండగా క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మడికొండకు చెందిన ఒక పేద కుటుంబానికి శుక్రవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.

'కులగణన' ప్రకటన హర్షణీయం

నవతెలంగాణ-హన్మకొండ



తెలంగాణ రాష్ట్రంలో కుల గణన నిర్వహించి బీసీ కులాల లెక్కలు తీస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు హర్షం వ్యక్తం చేశారు. బిసి కుల గణన వల్ల ఆయా కులాల ప్రజల ఆర్థిక సామాజిక రాజకీయ పరిస్థితులు తేట తెల్లమవుతాయన్నారు. దేశవ్యా ప్తంగా అనేక రాజకీయ పార్టీలు బీసీ సంఘాలు కులగణన చేయాలని అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు.

క్రీడాకారులకు ఎంపీడీవో చేయూత

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు సాయిశృతి జాతీయస్థాయి రగ్బీకి, కే.లహరి జాతీయ స్థాయి ఫుట్‌బాల్ క్రీడలకు ఎంపిక కావడంతో ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి వారి ప్రయాణ ఖర్చులకోసం ఒక్కొక్క క్రీడాకా రులకు రూ.2వేల చొప్పున అందించారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం తప్పదు

- సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రాపాణి
- పార్లమెంట్‌లో ఎంపీల సస్పెన్షన్‌పై సీపీఎం, సీపీఐ నిరసన



నవతెలంగాణ-హన్మకొండ

రాబోయే ఎన్నికల్లో బిజెపిని ప్రజలు తరిమికొడతారని సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎం, సీపీఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి, సిపిఐ రాష్ట్ర నాయకులు తక్కలపెల్లి శ్రీనివాస్ లు మాట్లాడుతూ లోక్ సభలో చొరబడిన ఆగంతకులకు పాస్‌లు ఇచ్చిన బిజెపి ఎంపిపై చర్యలు తీసుకోకపోగా కనీసం ప్రశ్నించలేదని విమర్శించారు. ప్రధాని, హోంమంత్రి ఎక్కువ రోజులు సభకురారని సభలో మాట్లాడారని బయట ఇంటర్వ్యూలు, పార్టీ సమావేశాల్లోనూ మాట్లాడతారన్నారు. భద్రతా వైఫల్యం తీవ్ర మైన అంశమని ఈ విషయాన్ని అందరూ ఖండించాలన్నారు. ప్రతిపక్షాలు రాజకీయం చేయడం మానుకోవాలి, దీని వెనుక ఉన్న వ్యక్తుల మూలాలను, వారి ఉద్దేశాలను తెలుసుకోవడం కూడా అంతే అవసరం అంటూ సభబయట సభా నాయకుడు సుద్దులు చెబుతున్నారు. భద్రతా వైఫల్యానికి బాధ్యత వహించి, దాన్ని సరిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకోవడం మాని ప్రతిపక్షాలపై ఎదురుదాడి చేస్తున్నారని వారు విమర్శించారు. పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యాలు బిజెపి ప్రభుత్వాల ఏలుబడిలోనే ఎక్కువగా సంభవిస్తున్నాయి. 22 ఏళ్ల క్రితం పార్లమెంట్‌పై ఉగ్రదాడి జరిగినప్పుడు ప్రధానిగా వాజ్‌పేయి, హోం మంత్రిగా అద్వానీ ఉన్నారు. మోడీ, అమిత్‌షా నాయకత్వంలోని సర్కారు హయాంలోనే తాజా ఘటన జరిగింది. నిరుద్యోగం, ధరల పెరుగుదల, మణిపూర్ మారణకాండను చర్చనీయాంశం చేయడమే లక్ష్యమంటూ ఆగంతకులు పొగ బాంబులు వేసి ఊరుకున్నార ని వారు తలచుకుంటే విషవాయువులు, తుపాకులు తేగలిగే వారేమో! గొప్పలు మావి.. ఘోరాలు కిందివారివి అన్నట్టు ఈ ఘటనలోనూ మోడీ జోడీ నాయకత్వం అఘోరించిందన్నారు. జరిగిన దానికి తనదే బాధ్యత అని లోకసభ స్పీకర్ ప్రకటించేసుకున్నారన్నారు.



దేశవ్యాప్తంగా దర్యాప్తు చేస్తున్న సంస్థలు, సస్పెండైన భద్రతా అధికారులు హోం మంత్రి నేతత్వంలో పనిచేస్తున్నారో ? స్పీకర్ నేతత్వంలో పనిచేస్తున్నారో ? మరి. తమ ఎంపి ప్రతాప సింహ ఇచ్చిన పాసులపై ఆగంతకులు రావడానికి గల కారణాలపై సమాధానం చెప్పేందుకు అధికారపక్షం ముందుకు రాకుండా సస్పెండ్ చేస్తూ పోవడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. ప్రధాని, హోం మంత్రి సభలో ఉండాలని, సమాధానం చెప్పాలని అడగడం సభ్యుల కర్తవ్యం. అందుకు వారిని సభ నుంచి బహిష్కరించడం సమాధానం కాదు. ప్రజాస్వామ్యం అంతకన్నాకాదు. ప్రజాస్వామ్యాన్ని సమాధి చేయడమే అని వారన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవ రెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు వెంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, డ్.తిరుపతి, కుమార్, లింగమూర్తి, యాకయ్య, భానునాయక్, సిపిఐ జిల్లా నాయకులు తోట బిక్షపతి, భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, మండ సదాలక్ష్మి, ఆదరి శ్రీనివాస్, తోట బిక్షపతి, మద్దెలఎల్లేష్, కర్రె లక్ష్మణ్, భాషబోయిన సంతోష్ తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం దుర్మార్గం

హనుమకొండ చౌరస్తా : ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీల ఎంపీలను అకారణంగా పార్లమెంట్ నుండి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ఎమెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీఎత్తున డీసీసీ భవన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ లో భద్రతా వైఫల్యంపై కేంద్ర హోంమంత్రి ప్రకటన చేయాలని డిమాండ్ చేసినందుకు పార్లమెంట్ ఉభయ సభలో ఉభయ సభల్లో ఎంపిలపై సస్పెన్షన్ దారుణమన్నారు.

డిసెంబర్ 13న లోక్‌సభలోకి చొరబడ్డ వారికి పాస్ లు ఇచ్చిన బిజేపీ ఎంపీ ప్రతాప్ సింహాపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా హోంశాఖ మంత్రి ప్రకటనను కోరిన ఇండియా కూటమి ప్రతిపక్ష పార్టీఎంపీలను సస్పెండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం హత్యకు గురైందని మర్డర్ ఆఫ్ డెమోక్రసీ ఇన్ ఇండియా నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్‌యాదవ్, పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయశ్రీ రజాలి, టిపిసిసి కార్యదర్శి సయ్యద్ రజాలి, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మిర్జా అజీజుల్లా బేగ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, నల్ల మహాత్మా, టిపిసిసి రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి రహీమున్నిసా బేగం, మాజీ కార్పొరేటర్ సుంచుఅశోక్, నాయకులు బండారి జనార్ధన్ గౌడ్, బొంత సారంగం, మొహమ్మద్ సమద్, తాళ్ళపల్లి మేరీ, ఎస్. కుమార్ యాదవ్, గాండ్ల స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

వరకట్న వేధింపుల కేసులో నిందితులకు జైలుశిక్ష

నవతెలంగాణ-పర్వతగిరి

అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేసి యువతి ఆత్మహత్యకు కారణమైన భర్త, అత్తలకు కోర్టులో జైలుశిక్ష, జరిమాన విధిస్తూ వరంగల్ రెండవ అదనపు సెషన్స్ న్యాయమూర్తి వై.సత్యేంద్ర తీర్పు వెలువరించారు. పర్వతగిరి ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు గ్రామానికి చెందిన నల్లపు బిక్షపతి తనకుమార్తె నల్లపు అంజలి (23)ని హనుమకొండ మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన సంగం నరేష్‌కు ఇచ్చి అన్ని లాంఛనాలతో 2015 జనవరి 25న వివాహం ఘనంగా జరిపించారు. కొంతకాలం సజావుగా సాగిన అంజలి కాపురంలో భర్త నరేష్, అత్త విజయలు అదనపు కట్నం తీసుకురావాలని వేధింపులు, శారీరకంగా చిత్రహింసలకు గురిచేయడం ప్రారంభించారు. అప్పులు చేసి వివాహం జరిపించిన తల్లిదండ్రులకు చెప్పులేక, భర్త, అత్తలను సంతృప్తిపరచలేక అంజలి తీవ్ర మనోవేధనకు గురై పురుగుల మందు సేవించి 2016 ఆగస్టు 20న బలవన్మరణానికి పాల్పడింది. ఈ విషయంపై పర్వతగిరి పోలీసుస్టేషన్‌లో కేసునమోదు చేయగా మామునూరు ఏసీపీ మహేందర్ విచారణ జరిపి చార్జీషీట్ ఫైల్ చేశారు. న్యాయస్థానంలో బాధితుల వాంగ్మూళం, సాక్షులను విచారించిన న్యాయమూర్తి సత్యేంద్ర అంజలి భర్త సంగం నరేష్, సంగం విజయలను దోషులుగా నిర్ధారిస్తూ తీర్పు వెలువరించారు. భార్య మృతికి కారణమైన నేరస్తుడు సంగం నరేష్‌కు 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.2.10 లక్షల జరిమాన, అత్త సంగం విజయకు 7 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.25వేల జరిమాన విధించారు.

ఈ కేసును దర్యాప్తు చేసి నిందితులకు శిక్షపడేలా చార్జీషీట్ వేసి న్యాయస్థానంలో తన వాదనలను వినిపించిన ఏసీపీ మహేందర్, కోర్టు కానిస్టేబుల్ మోహన్, హోంగార్డు ఈ.సదయ్య, పిపి ఎం.సత్యనారాయణలను వరంగల్ సీపీ డాక్టర్ అంబర్‌కిషోర్‌ఝా అభినందించారు.

ఆకట్టుకున్న వ్యవసాయ విద్యార్థినీల ప్రదర్శన

ఒంటి మామిడిలో గ్రామ పఠం ద్వారా రైతులకు అవగాహన

నవతెలంగాణ-ఐనవోలు

ఐనోలు మండలం ఒంటి మామిడిపల్లిలో హైద్రాబాద్‌లోని మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్శిటీకి చెందిన విద్యార్థిని రూరల్ అవేరెనెస్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రాంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రంలో గత 45 రోజులుగా వ్యవసాయంపై అవగాహన పొందుతున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం వంటిమామిడి పల్లిలోని ఉన్నత పాఠశాలలో భాగ స్వామ్య గ్రామీణ అంచనా (పీఆర్ఏ) కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల ఆవరణలో ఏజీ బీఎస్‌సీ విద్యార్థిని ఎ.చండిక ఆధ్వర్యంలోని విద్యార్థిని బందం ఏ. సుప్రియ, పి.రితిక, ఏ.నిహారిక, బి.ప్రవళిక, సబితలు రంగు, రంగులతో వంటిమామిడి, ఐనవోలు గ్రామాల చిత్రపటాల్ని చిత్రీకరించారు. ఈ పఠాల్లో పాఠశాల, గ్రామ పంచాయతీ భవనం, పోస్టాఫీసు, పల్లెప్రకతి వనం , రైతు వేదిక, మల్లన్న స్వామి దేవాలయాలను చిత్రపఠాలను వేసారు.

విద్యార్థులు, రైతులకు వ్యవసాయం పనితీరు, మార్గనిర్దేశం చేయడం ద్వారా సమస్య అనే చెట్టును ఉపయోగించి గ్రామంలోని సమస్యలను రంగు రంగులతో గ్రామ పఠం వేసి గ్రామంలోని వనరులు సమస్యల గూర్చి విద్యార్థిని ఆకుల చండిచ తెలియజేశారు. గ్రామంలో రైతు వేదికల నిర్మాణం, పాఠశాల నిర్మాణాలపై



కూడా తెలియజేశారు. గ్రామంలో 5, రెండున్నర ఎకరాల సన్న, చిన్నకారు రైతుల వివరాలను తెలియజేశారు. మొక్కజొన్న, వరి పంటల సాగుపై వివరించారు.

ఈ కార్యక్రమానికి హజరైన కేవీకే అధికారులు డాక్టర్ రాజు, డాక్టర్ సాయికిరణ్‌లు విద్యార్థినిలను అభినందించారు. రైతు ప్రతినిధి రాజిరెడ్డి, వ్యవసాయ విద్యార్థినిలు ఎ.చండిక, ఏ. సుప్రియ, పి.రితిక, ఏ.నిహారిక, బి.ప్రవళిక, సబితలు పాల్గొన్నారు.

చెరువు నీటిని దోచుకుంటున్న వృద్ధి కంపెనీ

- చోద్యం చూస్తున్న అధికారులు
- నీటి దోపిడీని ఆపాలని రైతుల డిమాండ్



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని కటాక్షపూర్ పెద్ద చెరువులోని నీటిని ఎలాంటి అనుమతి లేకుండా గత నెల రోజులుగా 163 వ జాతీయ రహదారి నిర్మాణం గుత్తేదారు (వృద్ధి కంపెనీ) వారు రాత్రింబవళ్లు వందలాది ట్యాంకర్ల తో నీటిని తీసుకెళ్తున్నారు. తద్వారా చెరువులోని నీటి నిల్వ గణనీయంగా తగ్గాయని రైతులు ఆవేదన వెలిబుచ్చారు. ఒక సారి చెరువు నిండితే రెండు పంటలకు నీరు సమృద్ధిగా ఉండేవి, అలాంటిది వద్ధి కంపెనీ వారు నీటిని రోడ్డు నిర్మాణంలో వాడు కోవడంతో నీటికొరత ఏర్పడే దుస్థితి నెలకొందన్నారు. కటాక్షాపూర్ చెరువు ఆయకట్టు కింద ప్రతి ఏటా దాదాపు 1500 ఎకరాలు పంట సాగు జరుగుతోంది. చెరువు నిటి పారకం హౌజుబుజుర్గు కటాక్షపూర్, రేళకుంట, నీరుకుళ్ళ, నేరేడుపల్లి, గ్రామాల శివారు వరకు ఉంటుంది. ప్రతి సంవత్సరానికి రెండు పంటలు సాగు చేసుకుంటాం. కాని ఈ సంవత్సరం యాసంగి పంట వృద్ధి కంపెనీ నీటి దోపిడీతో సాగుకష్టమే అని వాపోతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అధికారులకు ముడుపులు ముట్టయేమో అందుకే చర్యలు తీసుకోవడం లేదని రైతులు అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత ఇరిగేషన్ అధికారులు స్పందించి కటాక్షపూర్ చెరువు లోని నీటి దోపిడీని ఆపాలని, లేని తరుణం లో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని రైతులు తెలిపారు.

నీటి పారుదల ఎఇ జ్యోతి రాణి వివరణ ...

కటాక్షపూర్ పెద్ద చెరువు నుండి నేటి తరలింపునకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. అట్టి సమాచారాన్ని పై అధికారులకు తెలిపి నీటిని తరలిస్తున్న వారి పై తగిన చర్యలకు తీసుకుంటామన్నారు.

హార్వెస్టర్ వాహనం ఢీకొని తాపీ మేస్త్రి మృతి

నవతెలంగాణ-శాయంపేట



హార్వెస్టర్ వాహనం ఢీకొని తాపీ మేస్త్రి ఎల్లబోయిన నారాయణ (43) అక్కడికక్కడే మరణించిన సంఘటన గురువారం రాత్రి జరిగినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలం నిజాంపల్లి గ్రామానికి చెందిన ఎల్లబోయిన నారాయణ తాపీ మేస్త్రి పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో గురువారం ఉదయం తన ద్విచక్ర వాహనంపై వరంగల్ పట్టణానికి వెళ్లి పని ముగించుకుని రాత్రి ఇంటికి వస్తుండగా గంగిరేణిగూడెం గ్రామ శివారులోని బతుకమ్మ విగ్రహం సమీపంలో హార్వెస్టర్ బండిని డ్రైవర్ బానోతు సైదులు అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా ఢీకొట్టడంతో నారాయణ అక్కడికక్కడే మరణించాడు. నారాయణ భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు.

బడిబయట పిల్లలకు కేజీబీవీలో అడ్మిషన్

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బడి బయట పిల్లల గుర్తింపు సర్వేలో పిట్టలగూడెంలో ఐదుగురు విద్యార్థులను గుర్తించి కేజీబీవీ వేలేర్ లో శుక్రవారం చేర్పించారు. ఈ సందర్భంగా ఎంపిఎస్ షోడశ పల్లి హెచ్ఎం డి.ప్రభాకర్ రెడ్డి, లోక్యతండ ఎస్‌జి టి టీచర్ ఎన్ ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడిలో ఉండే విధంగా సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. చదువు ద్వారానే సామాజిక అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి ప్రభాకర్ రెడ్డి, ఎన్ ప్రవీణ్ కుమార్, సిఆర్పి సిహెచ్ వెంకటేష్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ చంద్రరాజు వెంకటేష్, మొగిలిచర్ల శ్రీనివాసు, కేజీబీవీ ఎస్ఓ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చల్లా పరామర్శ

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మందపెల్లి సంజీవయ్య తండ్రి మంథపెల్లి కట్టయ్య కొద్దిరోజుల క్రితం మతి చెందగా శుక్రవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కట్టయ్య కుటుంబసభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ పరామర్శలో స్థానిక సర్పంచ్ కోరే రజీత రమేష్, ఎంపిటీసీ మందపల్లి మమత రాజు, నీరుకుళ్ళ సర్పంచ్ అర్షం బలరాం, బొల్లోజు కుమార్ స్వామి, దామేర మండల అధ్యక్షులు గండు రాము, వైస్ ఎంపిపి జాకిర్ అలీ, కాంతాల కేశవరెడ్డి తదితరులు ఉన్నారు.

కుటుంబ నియంత్రణ క్యాంపు

నవతెలంగాణ-కమలాపూర్ :



కుటుంబ నియంత్రణ క్యాంపును వినియోగించు కోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగరాజు తెలిపారు. శుక్రవారం వ్యాసక్టమి శాస్త్రచికిత్సల పక్షోత్సవం సందర్భంగా కమలాపూ ర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు కుటుంబ నియంత్రణ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులో పాల్గొనేవారు వారి వెంట ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ తీసుకొని రావాలని తెలిపారు.

ఇంచార్జి ఎంపీడీవోగా శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట ఇన్చార్జి ఎంపీడీవోగా ఎం.శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి బదిలీపై కమిషనర్ కార్యాలయం, పంచాయతీరాజ్ రూరల్ ఎంప్లాయిమెంట్, హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. ఆత్మకూర్ ఎంపీడీవో ఎం.శ్రీనివాసరెడ్డికి ఇన్చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో కృష్ణమూర్తి బదిలీపై వెళ్తుండడంతో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించగా ముఖ్యఅతిథిగా ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కీర్తి అనిత, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన చల్లా దంపతులు

నవతెలంగాణ-పరకాల



పట్టణానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు స్వర్గీయ వజ్ర రవికుమార్-దివ్యల ఏకైక కుమార్తె వివాహ వేడుకలు శుక్రవారం హనుమకొండలోని మయూరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దంపతులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నాగారం గ్రామ సర్పంచ్ బొట్ల భాస్కర్ తల్లి నర్సమ్మ ఇటీవల మరణించగా శుక్రవారం వారి స్వగృహంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు, జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో పాటుగా జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్,నేలపోగుల సర్పంచ్ దుసరీ గణపతి, అరువ శ్రీనివాస్ రెడ్డి, కాటం కుమారస్వామి, ఎంపీటీసీ తీగల సిద్దు గౌడ్, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు, బుషిగంపల ఆంజనేయులు, కొత్తకొండ గంగాధర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసిన కొండి వెంకటరెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కేవీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండి వెంకటరెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన గెలుపుకు కృషి చేసిన బచ్చన్నపేట కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అలాగే వారికి ఏలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటానని తెలిపారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో బొమ్మ ఆంజనేయులు గౌడ్, చింతల వెంకటయ్యలు ఉన్నారు.

నేడు పాలకుర్తికి ఎమ్మెల్యే యశస్వినీ రాక

నవతెలంగాణ-పాలకుర్తి



ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని మండలంలోని వలిమిడిలో గల శ్రీ సీతారామచంద్రస్వామి వైష్ణవ ఆలయంలో జరిగేఉత్తర ద్వార దర్శనానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డిలు హాజరవుతున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని పురస్కరించుకుని క్రిస్టమస్ వేడుకల సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు దుస్తుల పంపిణీ, మహాత్మ హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపకులు గంట రవీందర్, డాక్టర్ చుక్కా రామయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుకరిస్తున్న ఆల్ ఇన్ వన్ పుస్తకాలను మండలంలోని గూడూరు పాఠశాలలో విద్యార్థినీ,విద్యార్థులకు ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి అందజేస్తారని, ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

గవర్నర్‌ను కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తెలంగాణ గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్‌ను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన విందులో యశస్విని రెడ్డి గవర్నర్‌ను కలిసి పరిచయం చేసుకున్నారు.

దుప్పట్లు పంపిణీ చేసిన ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల



మండల కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు మొకిరాల దివ్య-యాకేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావించి నిరుపేదలైన వారిని గుర్తించి చలికాలంలోవారికి అవసరమైనటువంటి దుప్పట్లను సమకూర్చిన దివ్య యాకేష్ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూనేముంతల సోమనర్సయ్య, మండలాధ్యక్షులు ధరవత్ సురేష్ నాయక్, సీనియర్ నాయకులు వంగాల మల్లారెడ్డి, వెంగళరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తార, శ్రీ వర్ధన, ఎస్సీ సెల్ అధ్యక్షులు బిక్షపతి, మైనార్టీ సెల్ కలీం, మండల ప్రధాన కార్యదర్శి అంజయ్య, మండలయూత్ అధ్యక్షులు యాకన్న, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ బత్తుల వెంకన్న, మనోహర్, మహేందర్, జక్కుల సంజీవ, వీర్యానాయక్, హరీష్, సీని యర్ మండల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-రఘునాథపల్లి



మండల గూడెం, మేకల గట్టు పరిధిలో గల గ్రామపంచాయతీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆయా గ్రామాల్లో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చేసిన జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ఆరు గ్యారెంటీ పథకాలు అమలు కావాలంటే రాబోయే సర్పంచ్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందినట్లయితే స్టేషన్‌ఘనపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరా ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున తీసుకువచ్చి గ్రామాలు అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. అలాగే గతంలో మేకలగట్టు 208 సర్వే నెంబర్లు గల భూమి గురించి పెద్ద ఎత్తున పోరాటం చేసిన విషయం గుర్తు చేస్తూ మన ప్రభుత్వంలో సంబంధిత మంత్రిత్వ శాఖలతో మాట్లాడి ఆ భూమిని పేదలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు ఆ భూమిని పంచే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా పలువురు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్, మేకల నరేందర్, ఎంపీటీసీ బానోతు బిక్షపతి నాయక్, బిక్కు నాయక్, అరవింద్ రెడ్డి, బోనాసి క్రాంతి కుమార్, దేగల రాజశేఖర్, ఉడుత గోపాల్,హరిసింగ్, సీతారాం నాయక్, బక్క కొమురయ్య, చిలుకూరి వేణు, కాశెట్టి సత్యనారాయణ, పిట్టల కనకయ్య, పరిష గట్టయ్య, రఘుపతి, గోపగోని నారాయణ,వెంకట్ నాయక్, ఇల్లందుల ప్రకాష్, ఉడుత అంజయ్య, మన్నే కమలాకర్, ముక్క వెంకటయ్య, దేవీ గోపాల్ రెడ్డి, మన్నే చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలగణపురం



మండలంలోని బండ్లగూడెం గ్రామానికి చెందిన గట్టగల్ల నర్సయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆర్థిక సహాయంగా 3000 రూపాయలు అందించి ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ


నవతెలంగాణ-పెద్దవంగర



మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు భారత మాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బుదారపు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి, ఉత్తమ గ్రేడ్ ర్యాంకులు సాధించాలన్నారు. సమయాన్ని వృథా చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, టకీ పాషా, అంజయ్య, యాకయ్య, షౌకత్ అలీ, విజయ్ కుమార్, వెంకన్న, శ్రీధర్, శ్రీనివాస్, సువర్ణ, హైమ, కరుణ పాల్గొన్నారు.

ఆక్సిజన్ ప్లాంట్‌ను సిద్ధం చేసిన వైద్య అధికారులు

నవతెలంగాణ-గార్ల



రాష్ట్రంలో కరోనా కేసులు నమోదు అవుతున్న తరుణంలో స్థానిక సిహెచ్‌సి ఆస్పత్రిలో ఆక్సిజన్ ప్లాంట్, ఇతర సౌకర్యాలను సిద్ధం చేస్తున్నట్టు హాస్పిటల్ సూపరింటెండెంట్ రమేష్ శుక్రవారం పరిశీలించారు. కరోన బాధితులకు వైద్యం అందించడం కోసం హాస్పిటల్‌లో అన్ని రకాలు సౌకర్యాలను సిద్ధం చేస్తున్నామని రమేష్ తెలిపారు. హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ మాస్కులు ధరించి, భౌతిక దూరం పాటించాలన్నారు.

ఎంపీల సస్పెన్షన్‌కు నిరసనగా కాంగ్రెస్ ధర్నా

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్







పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్‌కు నిరసనగా పీసీసీ ఆదేశాల మేరకు జనగామ కాంగ్రెస్ నాయకులు స్థానిక చౌరస్తాలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. సీపీఐ నాయకులతో కలిసి జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నాలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పలువురు నాయకులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ వైఖరి అవలంభిస్తోందని ఆరోపించారు.

పాలకుర్తి : సమస్యలపై పార్లమెంటులో ప్రశ్నించిన కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీల ఎంపీలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంటు నుండి అక్రమంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలో గల రాజు చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్‌తో కలిసి సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 13న పార్లమెంట్‌లో జరిగిన ఘటనపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి దోషులను శిక్షించాలని సభలో చర్చకు అనుమతించాలని కోరిన 150 మంది ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడాన్ని ఖండించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ నియంత ధోరణిని అవలంభిస్తుందని, రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో ఓటమి భయంతోనే ప్రతిపక్ష పార్టీల ఎంపీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించే గొంతుకలను కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తుందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీల ఎంపీలను అధిక మెజార్టీతో గెలిపించి దేశంలో కాంగ్రెస్ రాజ్యాన్ని స్థాపించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి గంగు కృష్ణమూర్తి, జిల్లా నాయకులు అనుముల మల్లారెడ్డి, జలగం కుమార్, చిలువేరి కృష్ణమూర్తి, మండల నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, కమ్మగాని నాగన్న గౌడ్, గాదెపాక భాస్కర్, నలమాస రమేష్ గౌడ్, లావుడియా భాస్కర్ నాయక్, చిలువేరు బాలరాజ్‌తో పటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : బీజేపీ నిరంకుశ పరిపాలనపై ప్రజలు తిరుగుబాటు చేయాలని పార్లమెంటరీ, ప్రజాస్వామ్య విలువలని కాపాడుకోవాలని, బీజేపీని ఓడించాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు, మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో అప్రకటిత ప్రజాస్వామ్యం నడుస్తుందని, అందుకు కారణమే పార్లమెంటులో ఎంపీలను సస్పెండని తెలిపారు. ప్రజాస్వామ్య పార్లమెంటరీ విధానానికి లోబడి పని చేయాలి, కానీ దానికి విరుద్ధంగా మాట్లాడే స్వేచ్ఛను హరించి వేస్తున్నారని, పార్లమెంట్ భద్రత వైఫల్యాలపై స్పందించి, నిలదీసిన ఎంపీలను సస్పెండ్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. నియంతృత్వ పోకడలను అవలంభిస్తున్న బీజేపీ విధానాలను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు కోడూరు మహాత్మ చారి, మహిళా అధ్యక్షురాలు వేన్ను వందన, నాయకులు చెరుకూరి శ్రీనివాస్, అల్వాల ఎల్లయ్య, కర్ణాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



వినియోగదారులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, ఆన్లైన్ కొనుగోళ్ల విషయంలో తగిన జాగ్రత్తలు వహించాలని,బ్యాంకుఖాతా వివరాలు, పిన్, ఓటిపి, సివివి వివరాలు గోప్యంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎం.రోజారాణి అధ్యక్షతన జరిగిన జాతీయ వినియోగదారుల దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, బ్యాంకు వివరాలు, ఓటీపీ వివరాలు ఎవరికి చెప్పొద్దని, ఆన్లైన్ షాపింగ్ మాధ్యమాల ద్వారా జరిగే తప్పుడు ప్రకటనలకు ఆకర్షితులై మోసపోవద్దన్నారు. ఈ కామర్స్, డిజిటల్ వర్తక శంఖంలో వినియోగదారుల రక్షణ అని, ఎలక్ట్రానిక్ నెట్వర్క్ ప్రధానంగా జరిగే ఇంటర్నెట్ ద్వారా వస్తువుల కొనుగోలు, సేవా, అమ్మకాలు, నిధుల డేటా ప్రసారం చేయడం జరుగుతుందని, వీటిపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. జనగామ పట్టణంలో తాగునీరు సరఫరా, వాటర్ ప్లాంట్ తనిఖీలు నిర్వహించి నిబంధనల ప్రకారం ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీ బస్సులు విద్యార్థుల కోసం అవసరమైతే ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేయాలని, వినియోగదారులకు అందించే సేవలో నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వినియోగదారులు ఏదైనా వస్తువు కొనుగోలు చేసి మోసపోయినట్లు గ్రహించిన ఎడల తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ వినియోగదారుల సహాయ కేంద్రం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 180042500333,1967 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదులు చేయాలని కోరారు.ఈసమావేశంలో పాల్గొన్న వినియోగదారులు, ప్రజలను, విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి వినియోగదారుల చట్టాలపై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, సాధిక్ అలీ వివరించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, డీఈవో వినోద్ కుమార్, సిపిఓ ఇస్మాయిల్, డిఎం సివిల్ సప్లై ప్రసాద్, లీగల్ మెట్రాలజీ డ్రగ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, హ్యాండ్లూమ్ ఏడి చౌడేశ్వరి, సంక్షేమ అధికారులు జయంతి, డిఎం మార్కెటింగ్ నరేందర్ రెడ్డి, హార్టికల్చర్ అధికారిని కే.ఆర్. లత, డీటీలు దేవా, శ్రీనివాస్, మెప్మా మహిళా సంఘాల ప్రతినిధులు, వినియోగదారుల సహకార ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు



పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

- మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె.శశాంక్

నవతెలంగాణ-మహబూబాబాద్

పార్లమెంటు ఎన్నికలకు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ 16వ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికలకు కావాల్సిన ఏర్పాట్లను కలెక్టర్ శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల కొరకు నియోజకవర్గం వారీగా కావాల్సిన గదులు, వసతులను అధికారులతో కలిసి పరిశీలించారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 101-డోర్నకల్,102-మహబూబాబాద్, 103-నర్సంపేట, 109-ములుగు,110-పినపాక,111-ఇల్లందు, 119-భద్రాచలం కలిపి మొత్తంగా 7 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయన్నారు. ఒక్కొక్క నియోజకవర్గానికి సంబంధించి కౌంటింగ్ కొరకు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ అలివేలు, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, టిఎస్ఈడబ్ల్యు, ఐడిసి ఇంజనీర్ అరుణ్ కుమార్, ఆర్ఐ కృష్ణ ప్రసాద్, ఎలక్షన్ విభాగం సిబ్బంది తదితరులు ఉన్నారు.

బుర్రా వెంకటేశంను కలిసిన నరేష్ కుమార్

నవతెలంగాణ-బచ్చన్నపేట



తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా నియమితులైన బుర్రా వెంకటేశం ఐఎఎస్ శుక్రవారం వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ హైదరాబాద్‌లోని వారి ముఖ్య కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం విద్యాలయాల అభివృద్ధి, విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి తీసుకురావల్సిన సంస్కరణలపై చర్చించారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ మన జనగామ ప్రాంత వాసి ఇంతటి అత్యుత్తమ స్థానంలో ఉంటూ రాష్ట్రాభివృద్ధికి ఎంతో సేవలందిస్తూ ఎనలేని కృషిచేస్తుండడం మనకు ఎంతో గర్వంగాఉందని,ఎంతో మంది యువతకు తను ఆదర్శమని కొనియాడారు.

పంచాయతీ కార్యదర్శి పై విచారణ

- మెమో జారీ చేసిన పంచాయతీ అధికారి రంగాచారి

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని పోచన్నపేట గ్రామ పంచాయతి కార్యదర్శి ధరావత్ వెంకటేశ్వర్లు అవినీతి, నిధుల అక్రమార్జన చేశారని గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు చేసిన ఫిర్యాదుపై శుక్రవారం క్షేత్ర స్థాయిలో జిల్లా అధికారులు విచారణ జరిపారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి మాట్లాడుతూ పోచన్నపేట గ్రామంలో వార్డు సభ్యులు అధికారులకు చేసిన ఫిర్యాదులో ఇంటి నిర్మాణ అనుమతులకు, లేఔట్ పర్మిషన్లకు, నిధుల చెల్లింపుల విషయంలోను అవినీతికి పాల్పడినట్లు లిఖిత పూర్వకంగా వివరించగా వాటిపై విచారణ జరిపించామన్నారు. వార్డు సభ్యుల ఫిర్యాదులోని అంశాలపై కార్యదర్శితో చర్చించి రికార్డులను పరిశీలన చేసినట్లు సంబంధిత తీర్మాన మినిట్ బుక్కులు, రికార్డు బుక్కులను తమ వెంట తీసుకువెళ్లినట్లు పూర్తిస్థాయిలో పరిశీలన చేస్తామన్నారు. ప్రస్తుతం కార్యదర్శి తీర్మానం బుక్కులో వార్డు సభ్యుల హాజరు సంతకాలు నమోదు చేయనందు పై మెమో జారీ చేసి, తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘురామకృష్ణ, గ్రామ సర్పంచ్ గట్టు మంజుల, ఉప సర్పంచ్ జూల పెద్ద కృష్ణ, వార్డు సభ్యులు మేకల ఉపేందర్ రెడ్డి, జూల చిన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, లలిత్ కుమార్

నవతెలంగాణ-లింగాలఘనపురం

అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా అదనపు లోకల్ బాడీ కలెక్టర్ పవర్ పింకేష్ కుమార్, లలిత్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని సిరిపురం గ్రామంలో, ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండి సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు.ఏసమాచారం అడిగిన వెంటనే అందించాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది అదనపు కలెక్టర్‌కు సన్మానం చేశారు. వీరి వెంట డిఆర్‌డిఓ మొగులప్ప, ఎంపిడివో సురేందర్, ఎంపిఓ మల్లికార్జున్, ఐకెపి ఎంపిఎం శంకరయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శిలు ఉన్నారు.



ఘనంగా గణిత దినోత్సవం వేడుకలు





నవతెలంగాణ-లింగాలఘనపురం

గణిత మేధావి శ్రీరామానుజన్ జయంతి సందర్భంగా లింగాల ఘనపూర్‌లో పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయులకు టిఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానం చేశారు. టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు పొట్ట బత్తిని భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రధానోపాధ్యాయులు మారోజు మల్లికార్జున్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ రామానుజన్‌ని స్ఫూర్తిగా తీసుకొని, గణితాన్ని భయంతో కాకుండా ఇష్టంతో చదవాలని పిల్లలకు సూచించారు. గణిత ఉపాధ్యాయులు సామల యాదగిరి, చీటురు బిట్ల రవి శంకర్, సిరిపురం, పద్మజ, బెజగం అప్పయ్య గుమ్మడవెల్లి భాగ్యలక్ష్మిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, మండలాధ్యక్షులు భాస్కర్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, మండల బాధ్యులు నవీన్, లక్ష్మణ్ గౌడ్‌లు పాల్గొన్నారు.

పీవీఆర్ పాఠశాలలో...

మండలంలోని వనపర్తి పివిఆర్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ పి.వెంకట్ రెడ్డి, చైర్ పర్సన్ శ్రీలత రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పీవీఆర్ మాట్లాడుతూ గణితం లేని ప్రపంచం లేదని, మనం ప్రతినిత్యం గణితంలోనే ఉన్నామని, గణితం అనేది మన చుట్టూ నిత్య కార్యక్రమాలు ఒక భాగం అని గ్రహించాలని తెలిపారు. విద్యార్థులలో లాజికల్ థింకింగ్, రీజన్ థింకింగ్ అభివృద్ధి చెందాలంటే లెక్కల పట్ల మక్కువ చూపాలని తెలిపారు. మన పాఠశాల విద్యార్థులు వివిధ స్థాయిలో గణిత పోటీలలో ప్రతిభ కనబరుస్తూ పాఠశాలకు మంచి పేరు తెస్తున్నారని తెలిపారు.

పాలకుర్తి : విద్యార్థినిలు గణిత శాస్త్రంలో ప్రతిభను కనబరిచి ముందుకు సాగాలని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల ప్రత్యేక అధికారి బైరపాక నవీన సూచించారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో గల కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణితం అంటే భయం వద్దని, అర్థం చేసుకునే వారికి అతి సులువుగా ఉంటుందన్నారు. విద్యార్థినీలు గణిత భావాలను, చార్టులు నమూనాల రూపంలో ప్రదర్శనలు ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థినిలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఇనుగుర్తి : మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల (బాలికలు) పాఠశాల/కళాశాల, ఇనుగుర్తి నందు ప్రిన్సిపల్ బి.భాగ్యం ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలు, గణితం యొక్క ప్రాధాన్యతను ఉపన్యాసం, వ్యాసరచన, పాటలు, నృత్యం, డ్రామా, క్విజ్, ఏకపాత్రాభినయం వంటి కార్యక్రమాలతో విద్యార్థులకు మెదడుకు మేత వంటి ఉత్తేజిత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ బి.భాగ్యం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.భాగ్యం, గణిత ఉపాధ్యాయులు ఎం.లక్ష్మి, ఈ.గీత, హెచ్.అనసూయ, డి.వినోద్, పదవ తరగతి విద్యార్థులు జె.శృతి, బి.మధుప్రియ కే.మేఘన, పి.అమూల్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దవంగర : గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బుదారపు శ్రీనివాస్, రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్య జీవితంలో గణితానికి ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి గణిత సబ్జెక్టు పై ఆసక్తిని పెంచుకుని రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు గణితమేళా, ముగ్గులు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య టకీ పాషా, అంజయ్య, షౌకత్ అలీ, యాకయ్య, విజయ్ కుమార్, శ్రీధర్, వెంకన్న, శ్రీనివాస్, సువర్ణ, హైమ, కరుణ పాల్గొన్నారు.

గూడూరు : మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. సీతా నాగారంలోని బాలుర గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, ఉట్ల మట్టేవాడలోని గిరిజన బాలురు ఆశ్రమ పాఠశాల, మండల కేంద్రంలోని జెడ్పిటిఎస్ బాలుర బాలికల పాఠశాలల్లో, పలు ప్రభుత్వ యుపిఎస్ పాఠశాలల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా పాఠశాలలో గణిత మేళా నిర్వహించి ఘనంగా జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరశురాములు, మురళి, రవి, నాగయ్య, ప్రభాకర్, రాజేందర్, సారయ్య, సాంబయ్య, వెంకటేశ్వర్లు, రమేష్, స్వామి గూడూరు బాలుర జడ్పీఎస్ ప్రధానోపాధ్యాయులు, చీర బిక్షపతి, ఊట్ల మట్టేవాడ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరులాల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.









బయ్యారం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ రోజు శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజును గణిత దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ కోటేష్ విద్యార్థినీ, విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ కే.సంతోష్, అధ్యాపకులు,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కే.సాయికుమార్



నవతెలంగాణ-మహబూబాబాద్

నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని కోరుతూ జనవరి 12న నిర్వహించే ఛలో పార్లమెంట్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కే.సాయికుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని, అందరికీ ఉచిత విద్య, ఉపాధి కల్పించాలనే డిమాండ్‌తో ఛలో పార్లమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని, అణగారిన వర్గాలు విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర చేస్తుందన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యా రంగానికి తక్కువ నిధులు కేటాయిస్తుందని, 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆదానీ, అంబానీ ఆదాయం పెరగడం ఊడిగం చేస్తూ విశ్వప్రయత్నాలు చేస్తుందన్నారు. యూనివర్సిటీలకు బడ్జెట్ కేటాయించకుండా ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహిస్తుందన్నారు. దేశ విద్యారంగ పరిస్థితిని కాపాడాలని, అందుకు విద్యార్థులు అందరూ ఏకం అవ్వాలని పిలుపు నిచ్చారు. ఛలో పార్లమెంటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.జిల్లా సహాయ కార్యదర్శి సూర్యప్రకాష్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతులను, మీడియా హక్కులను నొక్కేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని పడ గొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బానోత్ సింహాద్రి, భూక్యా రాజేష్, పట్టణ నాయకులు డానీ, కడారి ఉపేందర్, రాజేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అక్రమాలపై సీబీఐతో విచారణ చేయించాలి

- శంతన్ రామరాజు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి



నవతెలంగాణ-మహబూబాబాద్

మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన బీఆర్ఎస్ సర్కార్ పై సీబీఐతో విచారణ జరిపించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇదే విషయమై శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ ఎందరో విద్యార్థులు, మేధావుల బలిదానాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ రాష్ట్రంలో ప్రజాహక్కులను కాలరాస్తూ అభివృద్ధి మాటున ఆర్థిక విధ్వంసం చేశారన్నారు. సామాన్యులకు న్యాయమైన పాలన అందించాల్సిన బీఆర్ఎస్ అనవసర అప్పులు చేసి ప్రతీ ఒక్కరి తలమీద సుమారు రెండు లక్షల అప్పుల కుంపటి పెట్టారని ఆగ్రహం వెళ్లగక్కారు. వాళ్ళు చెప్తున్న ప్రాజెక్టులు, నూతన భవన సముదాయాలల్లో జరిగిన అవినీతికి రాష్ట్రం ఆర్థికంగా అధోగతి పాలయ్యిందని విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు, బీసీ,ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీనవర్గాలకు స్త్రలాంటి న్యాయం జరగలేదన్నారు. మిగులు బడ్జెట్‌తో ప్రారంభమైన తెలంగాణ ప్రస్థానం ఇయ్యాల నడిబజార్లో నవ్వులపాలవుతోందన్నారు. బీఆర్ఎస్ టీమ్ చెప్తున్న ఉచిత కరెంటు, దళితబంధు, బీసీబంధు, మిషన్ భగీరథ నీళ్ల, లోన్లు ఎంతమందికి ఇచ్చారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ చేసిన అప్పులపై సీబీఐతో విచారణ చేయించి ప్రజలకు వాస్తవాలు తెలియపర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అప్పులు తెచ్చి ఆస్తులు పెంచినం అంటున్న బీఆర్ఎస్ రాష్ట్ర అభివృద్ధి ఆస్తుల విలువ అనేది కేవలం కాలానుగుణంగా పెరిగిన అభివృద్ధే అని అన్నారు. మార్పు కోరుకున్న ప్రజలు బీఆర్ఎస్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా కూడా ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమలో కేసీఆర్ అండ్ టీమ్ ఉండడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు.ఏదేమైనా పదేండ్ల నిరంకుశ పాలనకు చరమగీతం పాడిన ప్రజలు వారుచేసిన అవినీతిపై విచారణ చేపట్టాలని కోరుకుంటున్నారన్నారు.

దొంగతనం కేసులో వ్యక్తి అరెస్ట్



నవతెలంగాణ-తొర్రూరు

దొంగతనం కేసులో పోలీసులు ఒక వ్యక్తిని అరెస్టు చేసి మూడు లక్షల రూపాయల సొత్తును స్వాధీనపరుచుకున్నారు. సంఘటన వివరాలనుశుక్రవారం డీఎస్పీ వెంకటేశ్వర బాబు తెలిపారు. ఈనెల 18న అర్ధరాత్రి తొర్రూర్‌లో నివాసం ఉంటున్న మాదేటి వెంకట రాజ్యలక్ష్మి, భర్త సూర్యరావులు వారి బంధువుల రిసెప్షన్ నిమ్మితం ఖమ్మం వెల్లగా ఎవరో గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోకి వెళ్లి బీరువాలో ఉన్న నగదు దొంగలించుకు వెళ్లగా రాజ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన తొర్రూర్ సీఐ సత్యనారాయణ దర్యాప్తులో భాగంగా క్లూస్ టీం సహాయంతో నేరస్థలాన్ని క్షుణంగా పరిశీలించి ఆధారాలు సేకరించారని తెలిపారు. ఈ కేసులో దొంగతనం చేసిన నల్గొండ జిల్లా నేరేడుచర్ల మండలం మేడారం గ్రామానికి చెందిన మీసాల రవి తండ్రి ఏలీయా (28)ను అరెస్ట్ చేసి దొంగ సొత్తు 3 లక్షల నగదు రికవరీ చేశామని, సదరు మీసాల రవి అనువ్యక్తి రాజేశ్వరి భర్త సూర్యారావుకి బాగోగులు చూసుకోవడానికి ఒక ప్రైవేయిట్ సంస్థ ద్వారా కేర్ టేకర్‌గా వారి ఇంట్లో గత నాలుగు నెలల క్రితం చేరి, నమ్మకంగా ఉన్నట్లు నటించి దొంతనానికి పాల్పడినట్లు తెలిపారు. ఏలాంటి పరిచయం లేని వ్యక్తులను పనిలో పెట్టుకోవద్దని, పనిలో పెట్టుకునేటప్పుడు ఎంక్వయిరీ చేయాలని, ఇల్లు కిరాయికి ఇచ్చినపుడు కిరాయికి ఉండేవారి ఆధార్‌కార్డ్స్ తీసుకోవాలని సూచించారు. ఈ కేస్‌ని కేవలం రెండు రోజులో ఛేదించిన సీఐ సత్యనారాయణను డీఎస్పీ వెంకటేశ్వర బాబు అభినందించారు.

విద్యార్థులను ప్రోత్సహిస్తున్న వెంకన్న

నవతెలంగాణ-బయ్యారం



పే బ్యాక్ టు ది సొసైటీ అనే నినాదాన్ని అనుసరించి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా ఉద్యోగం నిర్వహిస్తున్న గంగావత్ వెంకన్న గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులను, యువతను మేలుకోల్పుతు వారి భవితకు బాటలు వేస్తున్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలకు వందకు వంద శాతం ఫలితాలు తీసుకురావాలని సూచించారు. లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యాన్ని సాధించడానికి చేసే ప్రయత్నంలో నీ శక్తి సామర్థ్యాలు, ఆత్మ విశ్వాసం, నమ్మకం కలుగుతాయని, లక్ష్యం కోసం కలలు కనాలి ఆ కలలను సాకారం చేద్దాం అనే ధృఢ సంకల్పంతో ముందుకు కదలాలని సూచించారు.

27న నేషనల్ ఇంటర్ డిస్టిక్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ డిస్టిక్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం మహబూబాబాద్‌లో ఈనెల 27న ఉదయం 9గంటలకు ప్రారంభమవుతాయని అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బి.నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో అండర్ 14,16 బాలబాలికలకు మహబూబాబాద్ జిల్లా స్థాయి ఎంపికలు జరుగుతాయని తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఫిబ్రవరి 2024 గుజరాత్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో మన మహబూబాబాద్ జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. ఇందులో పాల్గొనే క్రీడాకారులు వయస్సు ధ్రువీకరణ పత్రము తమ వెంట తీసుకొని రావాలని తెలిపారు.

సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కోర్టులో స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పోస్టు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరుతున్నట్లు జిల్లా ప్రిన్సిపల్, సెషన్స్ జడ్జి చంద్రశేఖర ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పోస్టు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ అర్హులైన అభ్యర్థుల దరఖాస్తులు నేరుగా ఈ కార్యాలయానికి 17/01/2024 లేదా అంతకు ముందుగాని సాయంత్రం 5 గంటలలోపు చేరే విధంగా పంపించాలని, తదనంతరం వచ్చిన దరఖాస్తులు తిరస్కరించబడతాయని తెలిపారు. ఇందుకు లా, డిగ్రీ, లీగల్ మరియు మెజిస్టీరియల్ అనుభవం కలిగి ఉండాలన్నారు. ఇతర వివరాలకు జిల్లా కోర్టు అడ్మినిస్ట్రేషన్ విభాగాన్ని సంప్రదించాలన్నారు.

గెలుపు ఓటములు సహజం : మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబాబాద్

రాజకీయాల్లో గెలుపు ఓటమి సహజమని, నేటి ఓటమి పాఠాలు రేపటి గెలుపుకు బాటలని పదవి ఉన్న లేకున్నా పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు అండగా ఉంటానిని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ మాట్లాడారు. ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉండాలని వారికి సంక్షేమ పలాలు ప్రభుత్వ హామీలు అమలు పట్ల నిరంతరం పర్యవేక్షణ చేయాలని ప్రజల పక్షాన ఉంటూ భవిష్యత్ కార్యాచరణ చేయాలని, పార్టీ కార్యకర్తలకు అండగా అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మారినేని వెంకన్న, పరకాల శ్రీనివాస్ రెడ్డి, గద్ద రవి రాజు, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

- పాలకుర్తి కాంగ్రెస్ ఇంన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

బాధిత కుటుంబానికి అండగా ఉంటామని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రం చెందిన 13వ వార్డ్ సోమల తండాకి చెందిన జాటోత్ భన్న సరోజ కుమారుడు జాటోత్ యాకేందర్ రెండు రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, మండల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా అవసరాలకు తగినట్లుగా మొక్కలను పెంచాలి

- జిల్లా కలెక్టర్ కె.శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మొక్కల పెంపకాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి నర్సరీని డీఆర్డీఏ పీడీ సన్యాసయ్యతో కలిసి బ్యాక్ ఫిల్లింగ్‌ను పరిశీలించారు. అనంతరం నర్సరీ ప్రక్కనే ఉన్న పార్క్‌నిర్వహణ తీరును పరిశీలిస్తూ పార్క్‌ను ఆకర్షణీయంగా ఉండే విధంగా నిర్వహణ తీరు పెంచాలన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో సందర్శించేలా అందంగా తీర్చిదిద్దాలని, వసతులు ఏర్పాటు చేయాలని, సందర్శకులు కూర్చునేందుకు బెంచీలు ఏర్పాటు చేయించాలని, వాకింగ్ ట్రాక్ వినియోగంలో ఉండాలన్నారు. పార్క్, నర్సరీల తీరు మెరుగు పర్చేందుకు అధికారులు నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఎంఓ హరిప్రసాద్ పంచాయతీ సెక్రెటరీ కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.





రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలి...

ఆరుగాలం కష్టించి పంటలు పండించే రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ మండలం కంబాలపల్లి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ డీఆర్డీఏ పీడీ సన్యాసయ్యతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యాన్ని పరిశీలించారు. నిర్వాహకులతో కొనుగోళ్ల తీరును, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త రాదన్నారు. గన్నీ బ్యాగుల వివరాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం ధాన్యం కొనుగోళ్ల తీరును రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు స్పందిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరు బాగున్నదని, మార్కెట్‌లో ధాన్యంకు మంచి ధర పలకడంతో రైతులు మార్కెట్ వైపే మొగ్గు చూపుతున్నారని, దాంతో మద్దతు ధరకంటే అధిక లాభాలు పొందుతున్నారని కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పంటలు పండించే రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండాలని, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు వచ్చే విధంగా టోకెన్లు జారీ చేస్తూ, కొనుగోలు చేసిన ధాన్యాన్ని టాబ్‌లో నమోదు చేస్తూ అదేరోజు రవాణాకు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి రాగానే పరిశీలించి రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా కొనుగోలు చేసిన ధాన్యంలో శాంపిల్స్‌ని సేకరించి భద్రపరచాలన్నారు. ధాన్యం కొనుగోళ్లలో వినియోగించే సామాగ్రిని మాయిచ్చర్ మీటర్లు, వేయింగ్ మిషన్లు, టార్పాలిన్‌లు, గన్నీ బ్యాగులు అదనంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లో నిలువ చేయరాదని అదే రోజు రవాణా చేపట్టాలని మిల్లర్లుకు ముందుగా సమాచారం అందించాలన్నారు. రైతులకు త్రాగునీరు సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కృష్ణవేణి, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, డిపిఎం నళిని తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు కట్టిపెట్టి... ఇటుక బట్టీలు..!

- తొర్రూర్ డివిజన్ పరిధిలో యథేచ్చగా బట్టీల నిర్వహణ
- దుమ్ము, ధూళి, కాలుష్యంతో స్థానికుల ఇక్కట్లు
- సామాన్యునికి చుక్కలు చూపిస్తున్న ఇటుక బట్టి వ్యాపారులు





నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తొర్రూర్ డివిజన్ పరిధిలో పలు గ్రామాల్లో యథేచ్ఛగా ఇటుక బట్టీలు వెలుస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం అక్రమార్కులకు కలిసి వస్తుంది. డివిజన్‌లోని తొర్రూర్ మహబూబాబాద్ ప్రధాన రహదారి పక్కన, వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారి ప్రక్కన అనుమతి లేకుండా ఇటుక బట్టిని నిర్వహిస్తున్నారు. ప్రధాన రహదారి పక్కనే బట్టి ఏర్పాటు చేయడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇటుక బట్టీల దందా లాభసాటి వ్యాపారం కావడంతో ఎక్కడపడితే అక్కడ బట్టీలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రధానంగా మడిపల్లి గ్రామ శివారు, నెల్లికుదురు మండలం రామన్నగూడెం గ్రామ శివారులో ప్రధాన రహదారి పక్కనే ఇష్టానుసారంగా బట్టిని నిర్వహిస్తున్నారు. ఇటుక బట్టీలు వెలువరించే దుమ్ము, ధూళి, పొగ ఇతర ఉద్గారాలతో వాయు కాలుష్యం చోటు చేసుకుంటుందని స్థానికులు వాపోతున్నారు.ఇటుక కాల్చడానికి కలప, బొగ్గు, వ్యవసాయ పంట వ్యర్థాలు మాత్రమే వినియోగించాలని నిబంధనలు ఉన్నప్పటికీ, టైర్లు, ప్లాస్టిక్ వ్యర్థాలను వాడుతుండటంతో కాలుష్యం పెరిగిపోతుంది. కాల్చే సమయంలో దట్టమైన పొగ వెలువడుతుండడంతో స్థానికులు శ్వాస తీసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నారుల పరిస్థితి దయనీయంగా ఉంది. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ అధ్యయనం ప్రకారం ఇటుకబట్టీల్లో బొగ్గు ఎక్కువగా వినియోగిస్తుంటారు. బొగ్గు నుంచి ఎక్కువగా కాలుష్య కారకాలు అయిన కార్బన్ మోనాక్సయిడ్, సల్ఫర్ డయాక్సయిడ్ వంటివి వెలువడుతుంటాయి. వీటివల్ల శ్వాసకోశ వ్యాధులు సంక్రమిస్తాయి ప్రభుత్వమేమో వృక్షాలను కాపాడాలని చెబుతున్నప్పటికీ ఈ ఇటుక బట్టీల యాజమానులు చెట్లను యథేచ్ఛగా నరికివేస్తున్నారు. పర్యావరణం, భూగర్భ జలాలు అడుగంటి పోవడం, నేల దెబ్బతింటున్నా కనీసం అధికారులు ఎవ్వరూ కన్నెత్తి చూడటం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇటుక బట్టీల నిర్వాహకులు ఎటువంటి అనుమతి లేకుండా బట్టీలను నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకోక పోవడం దారుణమని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రధాన రహదారి వెంట ఇటుక బట్టిలను తొలగించాలని, కాలుష్యం ముప్పు నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

సామాన్యునికి అందనంత దూరంలో ఇటుకలు...

మధ్యతరగతి కుటుంబం ఇల్లు నిర్మించుకోవాలంటే ఇటుక రేట్లు విపరీతంగా పెంచుతున్నారు. 2000 ఇటుకకు ఒక ట్రాక్టర్ ఇటుకకు 13 నుంచి 14 వేల రూపాయలు అమ్ముతున్నారు. ఇదేంటని ప్రశ్నించిన వారికి ఇటుకలు అందివ్వడం లేదు. ఇటుక బట్టి వ్యాపారులందరూ సిండికేట్‌గా ఏర్పడి మధ్యతరగతి కుటుంబాలను నడ్డి విరుస్తున్నారు. ప్రతీ మనిషి జీవితంలో ఇల్లు కట్టుకోవాలని ఆశలను నట్టేట ముంచుతున్నారు. విపరీతమైన రేటు పెరిగిన కారణంగా ఇల్లు కట్టిన వారు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకపోతున్నారు.

ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి జోరుగా వ్యాపారం...

ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు వచ్చి తెలంగాణలోని సహజ వనరులను వినియోగించుకొని వారికే అధిక ధరలకు అమ్ముతున్నారు. ఇటుక బట్టీలకు అవసరమయ్యే చెరువు నల్లరేగడి మట్టి, చెట్లను కొట్టి కలప, నీరు, విద్యుత్ లాంటి వనరులను ఉచితంగా వాడుకొని ఇటుక బట్టీలు తయారుచేసి మళ్లీ తెలంగాణ ప్రజలకే అధిక ధరలకు ఇటుకలను అమ్ముతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనల ప్రకారం ప్రభుత్వ పన్ను ఎగ్గొట్టి జీఎస్టీ లాంటి ఎలాంటి పనులు ప్రభుత్వానికి కట్టకుండా ఇటుక బట్టీల వ్యాపారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

నిబంధనలు పాటించని ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలి :

ఎండి యాకూబ్, సీపీఎం మండల పార్టీ కార్యదర్శి



ఇటుక బట్టీల వ్యాపారం మూడు పూవులు ఆరు కాయలుగా విరజిల్లుతోంది. నిబంధనలు పాటించకుండా ఇటుక బట్టీలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో వారు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి వారిపై చర్యలు తీసుకోకుండా మీనమేశాలు లెక్కిస్తున్నారు. నిబంధనల ప్రకారం ఇటుక బట్టి వ్యాపారం చేసే వారు భూమిపై నాలా పన్ను కట్టి విద్యుత్, అటవీ శాఖ, పొల్యూషన్ అధికారుల అనుమతులు తీసుకోవాలి. అలాంటివేవీ లేకుండా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఎంపీలను సస్పెండ్ చేయడం పై రాస్తారోకో





నవతెలంగాణ-బయ్యారం

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంటు నుంచి ఎంపీలను సస్పెండ్ చేయడానికి నిరసిస్తూ శుక్రవారం మండలంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ మండలాధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణాధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత పార్లమెంట్ చరిత్రలో మునుపెన్నడు లేని విధంగా పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం సిగ్గుచేటన్నారు. ఈనెల 13న పార్లమెంట్‌లోకి కొంతమంది ఆగంతకులు చొచ్చుకొని రావడం దానిపై చర్చ జరగాలని ప్రధాని మోడీ, హోం మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేసిన వారి పై కక్ష పూరితంగా సస్పెండ్ చేయడం ఏమిటన్నారు. కార్పొరేట్లకు తొత్తుగా ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్న మోడీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ఓటమి తప్పదన్నారు. ఇటీవల పార్లమెంటులో చోటు చేసుకున్న పొగ బాంబు ఘటనపై సమగ్ర చర్చ జరపాలని దోషులను కఠినంగా శిక్షించి దేశ భద్రతను కాపాడాలని ప్రతిపక్షాలు కోరుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సర్పంచ్ కోటమ్మ, ఎంపీటీసీలు తిరుమల శైలజ రెడ్డి, తమ్మిశెట్టి కుమారి, సనప సోమేష్, సొసైటీ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ములుకూరి వీరారెడ్డి, తిరుమల ప్రభాకర్ రెడ్డి, వెంకటపతి, పగడాల శ్రీనివాస్, జూలకంటి సీతారం రెడ్డి, రాసామల్ల నాగేశ్వర్‌రావు, ఉపసర్పంచ్ గుంజ వీరాస్వామి, వేల్పుల శ్రీనివాస్, తగిర సత్తిరెడ్డి, సూరం సుధాకర్ రెడ్డి, భూక్యా ప్రవీణ్, జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు లక్ష్మి, మధుకర్ రాజు, తునికిపాటి క్రాంతి, నాగేందర్, జన్నార్ధన్, భూక్యా రవి, మండ రేణుక, నాగరాజు, బండి యాదగిరి గౌడ్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : ప్రజాస్వామ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఖూనీ చేస్తుందని, రాబోయే రోజుల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని టీపీసీసీ మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు అన్నారు. పార్లమెంట్‌లో ఎంపీల సస్పెన్షన్‌ను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలో బస్టాండ్, అన్నారం రోడ్డు, కూరగాయల మార్కెట్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సోమేశ్వర రావు మాట్లాడారు.బీజేపీ నియంతృత్వ ధోరణి వ్యవహరిస్తుందన్నారు. పార్లమెంట్ పై దాడి జరిగితే సమాధానం లేదని, భద్రత ఇచ్చే పరిస్థితి ఎన్డీయే ప్రభుత్వానికి లేదని అలాంటప్పుడు దేశానికి భద్రత ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా చట్టాలు తెస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించే ఎంపీల గొంతు నొక్కుతూ సభ నుంచి సస్పెండ్ చేశారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో తొర్రూరు మండలాధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణాధ్యక్షులు సోమ రాజశేఖర్,మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము, తూనం రోజా, నర్కూటి గజానంద్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, మండలాధ్య క్షురాలు బూర్గుల ప్రశాంతి, జిల్లా నాయకులు పెదగాని సోమయ్య, చిత్తలూరి శ్రీనివాస్,కాందాడి అచ్చిరెడ్డి, అలువాల సోమయ్య, అశోక్ రెడ్డి, సుదర్శన్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్ యాదవ్, యూత్ పట్టణాధ్యక్షుడు మహేష్ యాదవ్, నాయకులు నరేందర్ రెడ్డి, వెంకట సాయిలు, మహేందర్, గౌతమ్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ధరావత్ సోమన్న, నల్లపు రాజు, కొమరయ్య, ధీకొండ శ్రీనివాస్, గాండ్ల సంజీవ, శ్రీనివాస చారి, ముదసాని సురేష్, రాంబాబు, దేవేందర్ రాజు, లక్ష్మణ్, కుషాల్, భరత్ కుమార్, నర్సయ్య, మనోహర్, కిషన్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

- 100 పడకల ఆసుపత్రిగా అప్డేట్ చేయాలని వినతి



నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 100 పడకల ఆసుపత్రిగా అప్డేట్ చేయాలని కోరుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను హైదరాబాద్ తెలంగాణ సచివాలయంలో గూడూరు కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు కత్తి స్వామి, సొసైటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల యూత్ అధ్యక్షులు బుడిగ సతీష్ గౌడ్, లైన్ తండాకు చెందిన మహేష్‌లు కలిసి వినతిపత్రం అందజేశారు. 100 పడకల ఆసుపత్రిగా మార్చినట్లయితే ఏజెన్సీ మండలాలైనా గూడూరు, కొత్తగూడ, గంగారం గిరిజన ప్రజలకు వైద్యం అందుతుందన్నారు.



ఉపాధి హామీ పనుల్లో...

రూ:36 లక్షల 58 వేల787 అవినీతి..!

- రికవరీ చేయాలని ఆదేశించిన డీఆర్డీఏ ఏపీడీ శాంత కుమారి

నవతెలంగాణ-మరిపెడ

మండలంలో మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో అవినీతి జరిగిందని డిఆర్డిఏ ఏపీడి శాంతి కుమారి తెలిపారు. అట్టి డబ్బులను వెంటనే రికవరీ చేయాలని ఆమె ఆదేశించారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మరిపెడ మండలంలో మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి పనుల వివరాలను వెల్లడించారు. ఆమె ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీరారం 34,001, బాల్యా తండాలో 32,595, తండా ధర్మారంలో 43,387, లచ్చా తాండా 19,580, పాంబండ తండాలో 17,500, వెంకట్యాతండా, గుండేపుడిలో 1,02,837, ఎలమంచిలిపాడు తండాలో 3,489, బీచ్ రాజుపల్లిలో 58,206, ఉల్లేపల్లిలో 78,394, పురుషోత్తమాయగూడెంలో 2000, రాంపురంలో26,991, బుర్హాన్‌పూర్‌లో 30,779, గిరిపురంలో 14,811, అజ్మీర తండాలో 29,235, గాలివారిగూడెంలో 27,853, అనేపురంలో 2,65,339, అనెపురంస్టేజిలో 72,787, లక్ష్మాతండాలో 4,28,168, దంట్లకుంట్ల తండాలో 3,19,142, నీలికుర్తిలో 4,900, బావోజి గూడెంలో 36,782, అమృ నాయక్ తాండాలో 2,024, బుర్కీ తండాలో 2,307, చిల్లంచర్లలో 12,062, బొట్యా తండాలో 24,740,వెంకంపహాడ్‌లో 1,34,762, మూలమర్రి తండాలో 14,147, డిఎస్ఆర్ జెండాల్ తండాలో 18,221, లునావత్ తండాలో 40,280, కోట్యా తండాలో 1,258, వాల్యా తండాలో నిల్, ఎల్లంపేటలో 67,169, సోమ్లా తండాలో 23,984, తాళ్లఊకల్‌లో 2,11,803, బోట్యా తండాలో 2,65,612, ధర్మారంలో 28,340, అబ్బాయిపాలెంలో 6,696, ఎడ్జెర్లలో 1,29,731, చింతలగడ్డ తండాలో 23,181, తానంచర్లలో 47,408, దారవత్ తండాలో 2,35,240, గుర్రప్ప తండాలో 5,07,199, భూక్యా తండాలో 70,844, మరిపెడ మండలంలో 44 గ్రామ పంచాయతీలలో 36 లక్షల 58వేల 787 రూపాయల అవినీతి జరిగిందని ఈ డబ్బులన్నీ రికవరీకీ ఆదేశిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. లేనియెడల జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వారిపై తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆమె వెంట ఎంపీడీవో కే.ధన్‌సింగ్, సింగారపు కుమారు, ఎంపీపీ అరుణ రాంబాబు, జెడ్పీటీసీ శారద రవీందర్, ఏపీవో యాకూబ్ పాషా, అంబుడ్స్‌మెన్ జిల్లా అధికారి బెస్త ఆదాం, ఏపీవో మంగమ్మ, ఎస్ఆర్పీలు, సురేష్ ,నరసయ్య, డిఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు తదితరులు ఉన్నారు.

అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి : బాణాల రాజన్న



ఉపాధి హామీ పథకంలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని అవినీతిలో సంబంధం ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ ఉపాధ్యక్షులు బాణాలరాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమాలను సమగ్రంగా సర్వే చేసి కూలీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, నామ మాత్రంగా లెక్కలు చెబుతూ అవినీతి అక్రమాలతో ఉపాధి హామీ కూలీల నిధులు కాజేసినట్లు అయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో భాస్కర్ నాయక్, ఎల్ఎస్ నాయక్, వెంకన్న, వీరన్న పాల్గొన్నారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం | డిసెంబర్ 23, 2023 | www.navatelangana.com

మేడారం మహా జాతరకు పార్కింగ్ స్థలాల పరిశీలన

- ఐటీడీఏ పీవో అంకిత్

నవతెలంగాణ -తాడ్వాయి

వచ్చే ఏడాది ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జరిగే మేడారం మహా జాతరకు కోటి యాభై లక్షలకు పైచిలుకు అధిక సంఖ్యలో భక్తులు వివిధ వాహనాల ద్వారా రావడం జరుగుతుంది. ఇందుకుగాను మేడారం మహా జాతర సందర్భంగా ఊరటం ప్రదేశంలో ఐటీడీఏ పీవో అంకిత్ స్థానిక సర్పంచులతో, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో కలిసి శుక్రవారం పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఇందులో భాగంగా ఊరట్టం గ్రామపంచాయతీ పరిధిలోని పార్కింగ్ స్థలాలను స్థానిక సర్పంచ్ గొంది శ్రీధర్‌తో కలిసి పరిశీలించి గ్రౌండ్ లెవెలింగ్ పనుల కోసం రైతులు సహకరించాలని సర్పంచ్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీఓ అంకిత్ మాట్లాడుతూ... 2024 మేడారం మహాజాతర సందర్భంగా మేడారం దాని పరిసర గ్రామాల్లో కలుపుకొని మొత్తం 33 పార్కింగ్ స్థలాలను ప్రతిపాదించామని అన్నారు. త్వరలోనే పనులు పూర్తి చేస్తామని ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు పంచాయతీరాజ్ సహకారంతో పూర్తి చేస్తామన్నారు. 15 రోజుల్లో పనులు పూర్తి చేసేలా బాధ్యత గల అధికారిని ఏర్పాటు చేస్తూ ఆర్డర్ సిద్ధం చేయాలని ఎస్ఓను ఆదేశించారు. పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేస్తున్న క్రమంలో ఇబ్బందులు తలెత్తితే స్థానిక సర్పంచులు రైతులతో మాట్లాడి పరిష్కరించాలని తెలిపారు. పార్కింగ్ స్థలాలు వినియోగించే భూముల రైతుల జాబితాను సిద్ధం చేయాలని అన్నారు. పోలిస్, రెవెన్యూ సంబంధిత సర్పంచులు సమన్వయం చేసుకొని వెంటనే 33 రోజుల్లో పార్కింగ్ పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, డీఎస్పీ రవీందర్, పీఆర్ ఈఈ అజయ్‌కుమార్, సీఐ శంకర్, తాసిల్దార్ సురేష్, ఎస్ఐ ఓంకార్ యాదవ్, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్లు అధికారులు, సర్పంచులు చిడం బాబురావు, గొంది శ్రీధర్, గడ్డం అరుణ, సిద్ధబోయిన చిన్నక్క, తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-చిట్యాల



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం మండలంలోని దూతూపెల్లి గామాంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏ రైతు కూడా మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేదన్నారు. రైతులు మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతు భరోసా కేంద్రాలుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా పనిచేస్తాయని తెలిపారు. రైతన్నలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, గ్రామశాఖ అధ్యక్షుడు చెప్పల శ్రీను, ఆనందం, రాజు, బిక్షపతి, సురేష్, సంపత్‌రావు, లింగరావు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో విద్యార్థుల్లో వికాసం : డీడీ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



క్రీడలతో విద్యార్థుల్లో ఉల్లాసం మనోవికాసం కలుగుతుందని ఐటిడిఏ ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ పోచం తెలిపారు. ఐటీడీఏ పరిధిలో ఉమ్మడి వరంగల్ జిల్లాల వారీగా మూడు రోజులపాటు మండల కేంద్రంలోని కొమరం భీమ్ స్టేడియంలో కొనసాగిన క్రీడలు శుక్రవారం తో ముగుశా యి. బాల బాలికల అండర్ 14 అండర్-17 విభాగాల్లో జరిగిన క్రీడల్లో ఆయా పాఠశాలలో చెందిన20 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక చేశారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు డిడి పోచంతోపాటు ఆయా శాఖలకు చెందిన అధికారులు బహుమతి ప్రదానం చేశారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలి : ఎస్‌బీఐ బ్యాంక్

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రభుత్వ పథకాలు, వాటి ప్రాముఖ్యతపై ప్రజలు అవగాహన పెంచు కోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గోవిందరావుపేట బ్రాంచ్ మేనేజర్ సూర్య ప్రకాష్ అన్నారు. శుక్రవారం మండలంలోని చల్వాయి గ్రామంలో వికసిత్ భారత సంకల్ప జోడోయాత్ర కార్యక్రమాన్ని జిల్లా ఆఫీసర్ రాజ్ కమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ... బ్యాంకులో ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ సౌకర్యం వినియోగించుకోవాలని అ న్నారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ రాజీవ్ ఆరోగ్యశ్రీ ఆరోగ్య మిత్ర కొండా రమేష్ మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో 1672 రోగాలకు, ఉచితంగా వైద్యాన్ని పొందొచ్చని అన్నారు. రూ.10లక్షల వరకు ఉచిత వైద్యాన్ని పొందొచ్చని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కార్పొరేట్ హాస్పిటల్స్‌లో కూడా ఉచిత వైద్యాన్ని పొందొచ్చని అన్నారు. ములుగు జిల్లాలో 11,11,420 కుటుంబాల్లో 32, 55, 362 మెంబెర్స్ ఉన్నారని, 27245 మంది ఆరోగ్య శ్రీలో చికిత్స పొందారని ఉమ్మడి జిల్లా డిస్ట్రిక్ట్ మేనేజర్ పమ్మి విక్రమ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 351 ప్రైవేట్ హాస్పిటల్స్ 1009 ప్రభు త్వ ఆస్పత్రులు మొత్తం 1360 ఉన్నాయని టీమ్ లీడర్ సుమన్ తెలిపారు. సర్పంచ్ వీసం సమ్మయ్య ఆరోగ్యశ్రీ లబ్ధిదారులు, మహిళా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



IN THE COURT OF THE PRINICIPAL JUNIOR CIVIL JUDGE AT KOTHAGUDEM
O.S.NO. 154 of 2021

Between:
Kasanaboina Lingaiah .....*Plaintiff*
And
Gadapa Venkateswarlu ....*Defendant*

To,
1. Gadapa Venkateswarlu, s/o Komaraiah, Age: 58 Yrs, Occ: SCCL Employer, R/o: Plot No:574, Krishna colony, Bhupalapally(M), Jayashankar Dist. Pin Code: 506169.

NOTICE

Whereas the above named plaintiff filed the case for suit for recovery of money dated: 01-05-2019 At Medical shop, Superbazer, KL Medical at Kothagudem (T&M), Bhadradri-Kothagudem(D). The plaintiff filed for suit for recovery of money against the defendant. Defendant not received any summons from the Hon'ble court, the hon'ble courted ordered published the publication defendant appear before the Hon'ble court on or before 29-12-2023 for your appearance or your appointed an advocate in the above case.

Hence you are hereby directed to appear before the above said court at 10-30A.M. on: 29-12-2023 either in person or through your counsel, failing which matter will be decided in your absence, decided exparty.

//BY ORDER OF THE COURT//
B.MADHAVA RAO,
A.APARENDRA PRASAD,
S.PRAVEEN KUMAR,
B.DEVADAS- DODDA PRASAD,
ADVOCATES-KOTHAGUDEM

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

నవతెలంగాణ-మహాదేవపూర్

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి రాజిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం జాతీయ గణిత దినోత్సవం ఘనంగా జరిపారు. శ్రీనివాస రామానుజన్ ఆవిష్కరణల గురించి గణితంలో వారు చేసిన సేవలు గురించి ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ గణిత ఆకృతులు, ప్రయోగాలు విశేషంగా ఆకట్టుకు న్నాయి. గణితంలో క్విజ్ పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. గణిత ఉపాధ్యాయురాలు పి శ్రీలత, కే అనిల్ కుమార్‌ను ఉపాధ్యాయులు సన్మానించారు. ఉపాధ్యాయులు అశోక్, ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రాజయ్య, దేవేందర్ సక్కారం, ప్రవీణ్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో అప్రమత్తం....

- మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలీసుల నిఘా..
- రాష్ట్ర సరిహద్దుల్లో వాహనాల తనిఖీ



నవతెలంగాణ-వెంకటాపురం

విప్లవోద్యమాన్ని కేంద్రం అంచివేస్తుందని నిరసిస్తూ శుక్రవారం మావోయిస్టు పార్టీ దేశవ్యాప్త బందుకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ములుగు జిల్లా ఏజెన్సీ పోలీసులు అప్రమత్తమయ్యారు. తెలంగాణ సరిహద్దు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సుక్మా, బీజాపూర్ జిల్లాల్లో మావోయిస్టులు తీవ్ర అలజడి రేపుతున్న రేపధ్యంలో సరిహద్దు అటవీ ప్రాంతాన్ని అనుకొని ఉన్న ములుగు ఏజెన్సీలో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్‌డి అశోక్‌కుమార్, ఏటూర్‌నాగారం ఏఎస్‌పి సిరిశెట్టి సంకీర్త్‌లు ఏజెన్సీలోని పరిస్థితులను తెలుసుకుంటూ భద్రతపై పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. బందు నేపథ్యంలో మావోయిస్టుల హిట్ లిస్టులో ఉన్న వారిని మైదాన ప్రాంతాలకు వెళ్లాల్సిందిగా ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర పారా మిలిటరీ, ప్రత్యేక బలగాలు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాయి. సరిహద్దు కుండా రాష్ట్రంలోకి మావోయిస్టులు దొరపడకుండా ములుగు జిల్లాతో పాటు పక్కనే ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం, దుమ్ముగూడెం సరిహద్దు అటవీ ప్రాంతాల్లో గ్రేహౌండ్స్ బలగాలు జలన పడుతున్నాయి. బంద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా వెంకటాపురం సర్కిల్ పరిధిలో సిఐ బండారి కుమార్ నేతత్వంలో వెంకటాపురం, వాజేడు, పేరూరు ఎస్సైలు ఆర్. అశోక్, వెంకటేశ్వర్లు భద్రాచలం-వెంకటాపురం ప్రదనరహదారి పై అలుబాక వద్ద, సరిహద్దు జాతీయరహదా రిపై ముల్లకట్ట, గోదావరి బ్రిడ్జి సమీపంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేపట్టారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ప్రయాణికుల వివరాలు,ఆధార్ కార్డులు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నైట్ హాల్ట్ బస్సులు రద్దు

ముందస్తు చర్యల్లో భాగంగా భద్రాచలం నుండి వచ్చే వెంకటాపురం, పేరూరు, నైట్ హాల్ట్ బస్సులను రద్దు చేశారు. మావోయిస్టులు తల పెట్టిన బంద్ సందర్భంగా వెంకటాపురం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు దుకాణాలు తెరిచే ఉన్నాయి. మండల కేంద్రంలో మావోయిస్టు బంద్ పాక్షికంగా జరిగింది.

ఒక్క అవకాశం ఇవ్వండి.... మార్పు చూపిస్తాం

- సీఐటీయూ నాయకులు కంపేటీ రాజయ్య



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

ఈనెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో ఒక్క అవకాశం ఇవ్వండి సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం అంటే ఏమిటో పని చేసి చూపిస్తామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య అన్నారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-5 గనిలో ఫిట్ సెక్రటరీ ఏసుబాబు ఆధ్వర్యంలో గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో జరిగిన గేట్ మీటింగ్‌కు ముఖ్యఅతిథిగా రాజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా సిఐటియు అధ్యక్షులు బందు సాయిలుతో కలిసి ఆయన మాట్లాడుతూ... గత 30 సంవత్సరాలుగా కార్మిక సమస్యల పరిష్కారంపై సీఐటీయూ అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. గెలవకపోయినా ప్రతి నిత్యం కార్మికుల పక్షాన నిలుస్తూ పూర్తి స్థాయిలో సంఘం పని చేస్తుందన్నారు. ఓడిపోయిన మరుసటి రోజు నుండి కంటికి కూడా కనపడకుండా పోయి, కండువాలు మారుస్తూ కార్మికుల హక్కులని పక్కన పెట్టి స్వలాభాల కోసం పని చేస్తున్నారని అన్నారు. మళ్ళీ ఎలక్షన్ సమయంలో కల్లబొల్లి మాటలు చెబుతున్న సంఘాలు, నాయకులను నమ్మవద్దని హితవు పలికారు. గెలిచినా, ఓడినా అను క్షణం వేజ్ బోర్డు దగ్గరనుండి స్థానిక సమస్యల వరకు కార్మికుల పక్షానే ఉంటామన్నారు. కార్మికుల సొంతింటి పథకం కింద 250 గజాల స్థలం, 30 లక్షల వడ్డీ లేని గహ రుణాలు ఇప్పిస్తామని, కార్మికులు ఎవరు నివసిస్తున్న క్వార్టరు వారికి ఇప్పిసామని, కొత్త భూగర్భ గనులు ఏర్పాటుకు కృషియ చేస్తామన్నారు. తద్వారా సంస్థ భవిష్యత్తును కాపాడతామనానరు. సింగరేణి హాస్పిటల్‌లో స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకాలు ,సౌకర్యాలు మెరుగుకు కృషి, మూతపడిన సింగరేణి స్కూలును తెరిపించి, తక్కువ ఖర్చుతో కార్మికుల పిల్లలకు సీబీఎస్ఈ సిలబస్‌తో నాణ్యమైన విద్య అందించే ప్రయత్నం చేస్తామన్నారు. మారుపేర్ల సమస్య పరిష్కరించి, డిపెండెంట్ ఉద్యోగుల వయసు 35 నుండి 40 సంవత్సరాల వయసు పెంచేందుకు కృషి చేస్తామన్నారు. మహిళా ఉద్యోగులకు చట్టపరమైన హక్కులు కల్పిస్తామని తెలిపారు. కార్మికుల విజ్ఞతతో ఆలోచించి ఉదయించే సూర్యుని గుర్తు మీద ఓటు వేసి సీఐటీయూకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ పిట్ కమిటీ సభ్యులు వి రవి, డి ప్రసాద్, ఏ రమేష్, ఏ శ్రీధర్, కె రవికుమార్, తోట శ్రావణ్, ఎం రాజేందర్, ఆర్ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు వ్యతిరేకించాలి

- సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక, నియంతత్వ పోకడలు, మతతత్వ విధానాలను ప్రజలు వ్యతిరేకిం చాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధి పస్రాలో సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం తీగల ఆదిరెడ్డి అధ్యక్షతన జరిగింది. తుమ్మల వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు. పార్లమెంట్‌లో ఇటీవల జరిగిన పొగ బాంబు ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని అందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని ప్రతిపక్షాలు అడిగితే ప్రభుత్వం సమాధానం చెప్పకుండా ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం అప్రజాస్వామ్యకు చర్య అన్నారు. పార్లమెంట్‌లో ఒక పొగ బాంబు వేసిన వ్యక్తులు మైసూర్ పార్లమెంట్ బీజేపీ సభ్యుడు లెటర్ ప్యాడ్ పై పార్లమెంట్‌కు వస్తే చర్య తీసుకోకుండా హెూం శాఖ మంత్రి అమిత్‌షా సమాధానం చెప్పలేదన్నారు. 147 మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేసి, నల్ల చట్టాలను ఆమోదించుకున్నారని అన్నారు. దేశంలో గోమాసం తింటున్నారని దళితులు, ముస్లింలపై బీజేపీ మూక దాడులు చేయిస్తోందని అన్నారు. సనాతన సంప్రదాయాలను వ్యతిరేకించే వారందరూ దేశద్రోహులేనని వక్రీకరించడం తగదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పొదిల్ల చిట్టిబాబు, గొంది రాజేష్, మండల నాయకులు అంబాల మురళి, రెడ్డి పురుషోత్తం రెడ్డి, పల్లపు రాజు, కందుల రాజేశ్వరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీలను సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్ర బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్ నుంచి ఎంపీలను సస్పెండ్ చేయడం అప్రజా స్వామికమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. వామపక్షాలు ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బందు సాయిలు మాట్లాడుతూ... పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యంపై చర్చకు అవకాశం ఇయ్యాలని హెూంమంత్రి దానిపై మాట్లాడాలని ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులు ఒత్తిడి తీసుకురాగా, 143 మందిని అకారణంగా సస్పెండ్ చేయడం సరైనది కాదన్నారు. పార్లమెంటులో చోటు చేసుకున్న పొగ బాంబు ఘటనపై సమగ్ర చర్చ జరగాలని దోషులను కఠినంగా శిక్షించి దేశ భద్రతను కాపాడాలని డిమాండ్ చేశారు. జరిగిన ఘటనపై సమాధానం ఇవ్వకుండా ప్రతిపక్షాల నోరు నొక్కేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని విమర్శించారు. దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా కేంద్రం కర్కషంగా నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ప్రతి నిత్యం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్రం బీజేపీని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంపేటిరాజయ్య, పోలం రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య ఆత్కూరి శ్రీధర్, ఆకుదారి రమేష్, మేకల మహేందర్, వంగాల. లక్ష్మి, సిహెచ్ రవికుమార్, రాజేందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి చివరి వారం లోగా పనులు పూర్తి చేయాలి

- అంగన్వాడీ కేంద్రాల్లో మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పని చేయాలి
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో పోషణ వాటిక కింద ప్రతిపాదించిన అభివద్ధి పనులను ఫిబ్రవరి చివరి వారం లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.శుక్రవారం పోషణ వాటిక అభివద్ధి పనుల పై, మండలాల ఎంపిడిఓలతో సమీకత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ మన జిల్లాలో ఉన్న ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో మహిళల కోసం కుర్చీలు, గుడ్లు పెట్టుకునేందుకు ర్యాకు అందించామని అన్నారు. నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ జిల్లాలో భాగంగా జిల్లాలో అంగన్వాడి కేంద్రాలను 10 కోట్లతో అభివద్ధి చేసుకున్నామని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్య పరిస్థితి, వారికి అందిస్తున్న ఆహారం, నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రత తదితరవి తనిఖీ చేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లల సంపూర్ణ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. పిల్లలకు తెలుగు ఆంగ్ల భాష బేసిక్‌పై పట్టు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లల్లో విటమిన్ డి లోపం లేకుండా చూడాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్లకు రైస్ కుక్కర్ మిక్సీ మొదలగు సామాగ్రి పంపిణీ చేశామని అన్నారు. పోషణ్ వాటిక కార్యక్రమం కింద ప్రతిపాదించిన అభివృద్ధి కార్యక్రమాలను అంగన్వాడి కేంద్రాలలో వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఏర్పాటు చేసేందుకు 50 ఎల్ఈడీ టీవీలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఏమైనా మరమ్మతులు ఉంటే ప్రతిపాదించి వెంటనే పూర్తి చేసి టీవీలు అమర్చుటకు చర్యలు తీసుకోవాలన్నారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి సకాలంలో నిధుల యూసి సమర్పించేలా అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి నాగేశ్వర్ రావు, జెడ్పీ సీఈవో విజయలక్ష్మి పి.డి. డి.ఆర్.డి.ఓ పురుషోత్తం, ఎంపీడీవోలు, ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తితో విద్యార్థులు రానించాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తితో విద్యార్థులు రాణించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం మ్యాథమెటిక్స్ డే సందర్భంగా తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం అధ్వర్యంలో సమీకత జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొని శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీనివాస రామానుజన్ 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు అని అన్నారు. అనంతరం మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ లో విజేతలకు షీల్డ్, సర్టిఫికెట్, మెడల్స్ బహుకరించారు. ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ బహుమతి సాయి లోహిత(టీఎస్ఎంఎస్, దొబ్బల పాడు, మహముత్తారం) ద్వితీయ బహుమతి డి కష్ణవేణి(జెడ్పీహెచ్ఎస్ చిన్న కోడేపాక), తృతీయ బహుమతి విఘ్నేష్(జెడ్పీహెచ్ఎస్ భూపాలపల్లి), తెలుగు మీడియంలో ప్రథమ బహుమతి ఋషిత (జెడ్పీహెచ్ఎస్, బొమ్మపూర్ మహదేవపూర్), ద్వితీయ బహుమతి సౌజన్య (జెడ్పీహెచ్ఎస్, ఘనపూర్), తృతీయ బహుమతి సిందుజా(కేజీవీబీ మహాముత్తారం గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డీఈఓ రామ్‌కుమార్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎం హైస్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవం

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్ ఎంజీఎం హైస్కూల్‌లో శుక్రవారం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన భారతీయ గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ జయంతనిఇ పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు వివిధ రకాల ఎగ్జిబిట్స్ ప్రదర్శించి ప్రతిభ కనబరిచారు. పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లా డుతూ... ప్రతి విద్యార్థి గణితం పట్ల మక్కువ పెంచుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తయారు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, మ్యాథ్స్ టీచర్లు, శిరీష, అనిల్ కుమార్, కావ్య, చందన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీనివాస రామానుజన్‌ని ఆదర్శంగా తీసుకోవాలి

- కాకతీయ హై స్కూల్ కరస్పాండెంట్ రాజమహమ్మద్

నవతెలంగాణ-చిట్యాల



నేటి విద్యార్థులు ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞులు శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కాకతీయ హై స్కూల్ కరస్పాండెంట్ ఎండీ రాజమహమ్మద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాకతీయ హై స్కూల్‌లో శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల డైరెక్టర్ మహమ్మద్ ఆఫీస్, ఉపాధ్యాయ బందం శివరాజ్ భాస్కర్, సంపత్, సనంద, తేజస్విని, శైలజ, పరమేశ్వరి, రజిత పాల్గొన్నారు.

విశ్వదీప్తి పాఠశాలలో గణిత దినోత్సవం

నవతెలంగాణ-మల్హర్‌రావు



జాతీయ గణిత దినోత్సవాన్నీ పురస్కరించుకుని మండలంలోని కొయ్యూర్ గ్రామంలోని విశ్వదీప్తి ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా గణిత దినోత్సవం నిర్వహించినట్లుగా పాఠశాల కరస్పాండెంట్ ఎంకె సుదర్శన్ తెలిపారు. గణిత శాస్త్రం ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి గణిత శాస్త్రంపై పట్టు సాధించాలని సూచించారు. గణితంపై ఆసక్తి చూపిన విద్యార్థులకు భవిష్యత్ ఉంటుందన్నారు. అనంతరం గణిత శాస్త్ర ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వెటర్నరీ డాక్టర్ బుర్ర రాజాబాపుగౌడ్‌కు జాతీయ పురస్కారం.. పలువురి అభినందన

నవతెలంగాణ-పలిమెల/మహదేవపూర్



ఉమ్మడి మహదేవపూర్ మండలంలో వెటర్నరీ డాక్టర్‌గా 11 సంవత్స రాలు సేవలందించిన డాక్టర్ బుర్ర రాజాబాపుగౌడ్‌కు జాతీయ పురస్కారం దక్కింది. మహాదేవపూర్ నుండి డిప్యూటేషన్ మీద వెళ్లిన డాక్టర్ పీవీ నరసిం హారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ, వెటర్నరీ కాలేజ్, హైదరాబాద్ లోని వెటర్నరీ గైనకాలజీ అండ్ ఎనిమల్ రిప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్‌లో ఇన్‌స ర్వీస్ పీజీ అభ్యసిస్తున్నారు. జమ్మూలో ఈనెల 18- 20 వరకు జాతీయస్థాయి నాలుగో వెటర్నరీ, ఇంటర్నల్ ప్రివెంటివ్ మెడిసిన్ కార్యక్రమం జరిగింది. ఇందులో పాడి పశువుల్లో పునరుత్పత్తికి ఆటంకం కలిగించే అత్యంత అరుదైన గర్భాశయ వ్యాధిపై సమర్పించిన పరిశోధనకుగాను జాతీయస్థాయి ఉత్తమ పురస్కారం లభించింది. మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కే సతీష్‌కుమార్, గైనకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ కే వెంకటరమణ మార్గదర్శకంలో ఈ పరిశోధన ప్రతిభను చాటినట్లు తెలిపారు. జాతీయ పురస్కారం వచ్చేందుకు సహకరించిన వారందరికీ డాక్టర్ రాజబాబు గౌడ్ కతజ్ఞతలు తెలిపారు.

మృతుని కుటుంబానికి వైస్ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం అప్పయ్యపల్లి గ్రామానికి చెందిన రాయల నాగరాజు అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని శుక్రవారం వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ పరామర్శించి మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో సొసైటీ మెంబర్ కన్నబోయిన కుమార్ యాదవ్, మండల నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకుడు బొల్లి కొండ రాజయ్య కుమారుడు బొల్లికొండ ఆకాష్ ఇటీ వల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ పరా మర్శించి రూ.15 వేల ఆర్థిక సాయం అందజేసి అన్నివిధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు వైనాల రవీందర్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, చి ట్యాల బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం, మండల ప్రధాన కార్యదర్శులు సదానందం, రవీందర్, మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య, మండల నాయకులు నరేష్, కిరణ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్, నాయకులు రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ -ములుగు

విద్యార్థి దశలో విద్యతోపాటు క్రీడారంగాల్లో వచ్చే ప్రతి అవకా శాన్ని సద్వినియోగం చేసుకొని అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం స్థానిక డీఎల్ఆర్ గార్డెన్‌లో జిల్లా యువజన, క్రీడల శాఖ నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలు - 2023 యువజన కళాకారుల ఎంపిక కార్యక్రమంను కలెక్టర్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడా పోటీలలో విజయాలు సాధించి జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తేవాలన్నారు. చాలా మంది క్రీడాకారులు పేదరికం నుంచి గొప్ప స్థాయికి ఎదిగిన వారు ఉన్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా యువజన క్రీడల అధికారి వెంకయ్య, జిల్లా వైద్య అధికారి అప్పయ్య, విద్య శాఖ అధికారి పాణిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గణితంతో ఉజ్వల భవిష్యత్తు

ప్రధానోపాధ్యాయులు ప్రేమలత

నవతెలంగాణ- ములుగు



గణితంతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రధానోపాధ్యాయులు ప్రేమలత పేర్కొన్నారు. జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ములుగు మండలంలోని పత్తిపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం గణిత ఉపాధ్యాయుడు మురళీధర్ రూపొందించిన హైలైట్ ఆప్ హై స్కూల్ మ్యాథమెటిక్స్ అనే పుస్తకాలను ఇటీవల మంత్రి సీతక్క ఆవిష్కరణ చేసిన పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కాగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు మురళీధర్, రజిత ,నాగేందర్, ఏస్ నరసింహాచారి,హసీనా తదితరులు పాల్గొన్నారు.

గణితంను సులువుగా నేర్చుకోవాలి

దేవగిరి పట్నం మైనారిటీ పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ

నవతెలంగాణ- ములుగు



దేవగిరిపట్నం మైనార్టీ పాఠశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్స వం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ ఎగ్జిబిట్ ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ మాట్లాడుతూ గణితం అంటే భయపడకూడదని దానిని అర్థం చేసుకొని సులువుగా నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ముమ్మర తనిఖీలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహదేవ్‌పూర్ మండలంలోని బొమ్మపూర్ ఎక్స్ రోడ్ వద్ద శుక్రవారం సాయంత్రం మహదేవ్‌పూర్ ఎస్ఐ రాజకుమార్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీలు చేశారు. మావోయిస్టుల బంద్ సందర్భంగా ఎలాంటి ఎవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ ఎత్తున తనిఖీలు నిర్వహిం చారు. అటవీ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి గోదావరి పరివాహ క ప్రాంతాల్లో కాళేశ్వరం, మేడిగడ్డ వద్ద వాహన తఖీలు నిర్వహించి అను మానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. సరైన ధృవపత్రాలు లేని వాహన దారులకు జరిమానా విధించారు. ఈ తనిఖీలో సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జీఎస్ఆర్‌ను కలిసిన పీఆర్ ఉద్యోగులు

నవతెలంగాణ-గణపురం





నూతనంగా ఎన్నికైన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును గణపురం మండలం ఎంపీడీవో లెక్కల అరుంధతి ఆధ్వర్యంలో శుక్రవారం పంచాయ తీరాజ్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. వారి యొక్క సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అదేవిధంగా ఉద్యోగులందరూ ప్రత్యేక శ్రద్ధగా పనిచేయాలన్నారు. జయశంకర్ భూపాలపల్లిలోనే గణపురం మండలాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలన్నారు. ఈనెల 28 నుండి ప్రారంభమయ్యే గ్రామసభ సమావేశాలను సజావుగా జరిపి అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కావటి రజిత రవీందర్, వైస్ ఎంపీపీ విడుదనేని అశోక్, గ్రామ సర్పంచ్ గండ్ర ఆగమరావు, పంచాయతీ కార్యదర్శులు విజేందర్ నాగమణి రమేష్ నవీన్, హేమంత్, శ్రీకాంత్, నరేష్, షఫీ, రాజు, గౌతమి, దివ్య, శ్రావణి, సరిత, శరత్, రాకేష్, సీనియర్ అసిస్టెంట్ శ్యామ్, టైపిస్టు రమాకాంత్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జీఎస్ఆర్‌కు శుభాకాంక్షలు

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును శుక్రవారం తన స్వగ్రామం బుద్ధారంలో ఎంపీడీవో అరుంధతి, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీ సమావేశం ముగించుకొని స్వగ్రామం రాగా విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యే జీఎస్ఆర్ ఇంటికి వెళ్లి సన్మానించారు. దీంతో ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ అధికారులు అభివృద్ధి కోసం పని చేయాలని సూచించారు.

సింగరేణిలో ఏఐటీయూసీ జెండా ఎగరడం ఖాయం

- **ఏఐటీయూసీ జెండా.. కార్మికుల అండ..**

నవతెలంగాణ-కోల్ బెల్ట్



ఈనెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో ఏఐటీయూసీ(సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్) జెండా ఎగరడం ఖాయమని భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-1 ఇంక్లైన్‌లో ఫిట్ సెక్రటరీ మాటేటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌కు రమేష్ హాజరై ప్రసంగించారు. సర్కార్ సంఘాలు సింగరేణిలో గుర్తింపు స ఘం ఎన్నికలు ఆపడం కోసం అనేక కుట్రలు చేసినా, షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరిగేలా కోర్టు తీర్పు ఇచ్చిందని ఇది ప్రజాస్వామిక విజయమన్నారు. గతంలో అనేక కార్మిక చట్టాలను కొమురయ్య ఆధ్వర్యంలో సాధించిన ఘనత ఏఐటీయూసిదేనన్నారు. రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ గెలవగానే బొగ్గు తీసే పని కార్మికులకు, కార్మికుల సొంతింటి కల నెరవేర్చే బాధ్యత ఏఐటీయూసీ తీసుకుంటుందని తెలిపారు. కోల్ ఇండియా మాదిరిగా పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ తగ్గించే విధంగా కార్మికుల పిల్లల విద్య విషయంలో సింగరేణి పాఠశాలలను బలో పేతం చేస్తామన్నారు. ఏఐటీయూసీ ద్వారానే నూతన బొగ్గు బావులను ఏర్పాటు చేసేలా పోరాడతామని అన్నారు. ఈనెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఏఐటీయూసీ పోరాటాలకు ఆకర్షితులై సుమారు 50 మంది కార్మికులు యూనియన్‌లో చేరారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి గంగసరపు శ్రీనివాస్, ఎం.విజేందర్, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ్‌చందర్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ రామ్ చందర్, బ్రాంచ్ నాయకులు తాళ్ల పోశం, రాజ్ మహ్మద్, కొమ రయ్య, దేవా, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైన్స్ షాపును తొలగించాలని వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడి చెర్లలోని జమామసీదుకు 65 మీటర్ల దూరంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న మద్యం షాపును వెంటనే తొలగించాలని మండల కో ఆప్షన్ ఆయూబ్‌ఖాన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ విక్రమ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి శేఖర్‌కు వినతిపత్రాలు విరివిగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైన్స్ షాపు మజీద్‌కు దగ్గర నిర్వహించడంతో నమాజు లకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. కాటారం ఎక్సైజ్ అధి కారులకు ఫిర్యాదు చేయడంతో మసీదు నుంచి వైన్స్ దుకాణానికి 65 మీటర్ల దూరంలో ఉందని, మసీదు మాత్రం వక్స్ దేవాదాయ శాఖలో లేదని తమను బెదిరించినట్లు వాపోయారు. ఇప్పటికైనా నిబంధ నలకు విరుద్ధంగా ఉన్న మద్యం దుకాణాన్ని తొలగించి గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా నిర్మాణం చేపట్టిన వైన్స్ దుకాణం పెట్టిన ఇంటిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఎండి అజ్మట్ అలీ, అబ్దుల్ రహీం, మహ్మద్ కసిమ్, ఎండీ ఇజ్జ, అంకుస్,తాజ్,రాజ్ మమ్మద్, అక్బర్, ఎండీ గౌస్ పాల్గొన్నారు.

వికలాంగుడికి వీల్ చైర్ అందజేత

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని పస్రా గ్రామంలోని హరిజనవాడలో పూర్తిగా అంగ వైకల్యంతో గల గడ్డం సారయ్య కుమారుడు గడ్డం భాస్కర్‌కు శుక్రవారం ఉపాధ్యాయుడు భూక్య సక్రు నాయక్ సుమలత లు రూ.పదివేల విలువ గల వీల్ చైర్‌ను వితరణగా అందించారు. ఈసందర్భంగా సక్రు సుమలత దంపతులు మాట్లాడుతూ పూర్తిగా అంగవైకల్యుడు పూర్తిగా నడవలేని పరిస్థితి అతనికి కాస్త సహాయంగా ఉంటుందని రూ.పదివేల విలువచేసే వీల్ చైర్ ను అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పంగ శ్రీను, చుంచు యాకూబ్, దుర్గయ్య, రాంబాబు, మడిపల్లి శ్యామ్, పోశాలు , కోగర సదయ్య, సుమలత, పున్నం, పసుల సమ్మయ్య, శ్రీను, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు

పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



ముందస్తు క్రిస్మస్ పర్వదిన వేడుకలలో భాగంగా "యేసు ప్రేమిం చుచున్నాడు పరిచర్యలు" పాస్టర్స్ ప్రకాష్, సురేష్ ఆధ్యర్యంలో శుక్రవారం సూరారం, రాపల్లికోట, ఎనకాపల్లి, కిస్టారావుపేట్, అంబట్‌పల్లి గ్రామా లలోని అంగన్‌వాడీ పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రానోపాధ్యాయుల ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీసస్ లవ్స్ ప్రయర్ టీమ్ సభ్యులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, అటెండర్లు, తదితరులు సంతోషాన్ని వక్తం చేశారు. ప్రజలందికీ, విద్యా ర్థులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

వికలాంగుల జీవితలలో వెలుగులు నింపుతున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫాండేషన్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



శాశ్వతంగా కాళ్లు చేతులు కోల్పోయిన వికలాంగులకు కృత్రిమ కాళ్ళు, చేతులు ఉచిత పంపిణీ చేస్తామని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారు చెప్పారు. దీంతో భూపాలపల్లి జిల్లా నుండి మొలుగు, పెద్దపల్లి, జిల్లాల నుండి సుమారు 22 మంది కాళ్ల చేతులు కోల్పోయిన వారు వచ్చారు. వారికి వారికి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి సొంత ఖర్చులతో విశాఖపట్నం తీసుకెళ్లి వారికి కృత్రిమ కాళ్ళు, చేతులను అమర్చారు. ఈ సందర్భంగా ప్రొపెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ మాట్లాడారు. ఎవరైనా కాళ్ళ, చేతులు కోల్పోయిన వికలాంగులు ఉంటే తమ ఫౌండేషన్‌ను ఆశ్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జాయింట్ సెక్రెటరీ కొత్తపెల్లి రాజు, యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, టేకుమట్ల మండలం ఇన్‌చార్జి జెట్టి రమేష్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఏజెన్సీ మండలాన్ని అభివృద్ధి చేయాలని వినతి

నవతెలంగాణ-గంగారం

మండలంలోని దుబ్బగూడెం గ్రామపంచాయతీ గ్రామస్థులు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను కలిసి తమ సమస్యను విన్నవించుకున్నారు. తమ గ్రామ పంచాయతీని ములుగు జిల్లాలో కలపాలని కోరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం వందకు పైగా కిలోమీటర్లు దూరం ఉన్నందున అభివృద్ధికి నోచుకోలేకపోతున్నామని, ములుగు నుండి, బస్సు సౌకర్యం పస్రా-ములుగు-హన్మకొండ మీదుగాఉందని, అలాగే లింగాల గ్రామ పంచాయతీకి కేవలం అర కిలోమీటర్ మాత్రమే ఉందని,నష్టం వాటిల్లుతుందని గ్రామ పంచాయతీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో సువర్ణపాక రమేష్, ఈసం కాంతారావు (సర్పంచ్), జనగం వెంకన్న (ఉపసర్పంచ్), సువర్ణపాక లక్ష్మయ్య (మాజీ సర్పంచ్), ఈక ఎర్రయ్య కల్తి సమ్మయ్య, కల్తి శేఖర్, సువర్ణపాక పాపారావు, సువర్ణపాక రమేష్ వడ్లకొండ శ్రీను, సువర్ణపాక నరేందర్, జనగం వీరస్వామి, పెనక రమేష్, గాందర్ల, సారయ్య, గాందర్ల సమ్మయ్య పాల్గొన్నారు.





ఆర్‌ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ నూతన కమిటీ

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర ఆర్‌ఎంపీ,పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల నూతన కమిటీని శుక్రవారం పట్టణ కేంద్రంలోని పాటిమీద దేవాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల నూతన కమిటీ అధ్యక్షులుగా మాదారపు ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా ఎండి అబ్దుల్లా, కోశాధికారిగా దొంతుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గుండాల వేణు, మంగళపల్లి ప్రకాష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షులు ప్రకాష్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల గ్రామీణ వైద్యుల అందరి సమక్షంలో మండల కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కమిటీలో ఉన్న సభ్యులు మరొక కమిటీకి మద్దతు పలకొద్దని ఈ నిబంధనను వ్యతిరేకించిన వారికి 5 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు.తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు ఆర్‌ఎంపీ, పీఎంపీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతీ సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు.

బడిబయట పిల్లల గుర్తింపు సర్వే



నవతెలంగాణ-పెద్దవంగర

బడి బయటి పిల్లలను గుర్తించేందుకు సీఆర్పీలు సర్వే చేపడుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం గంట్లకుంట ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కన్న శ్రీనివాసరావు, సీఆర్పీ రమాదేవి (ఓఎస్సీ) సర్వే చేపట్టారు. గ్రామంలో శార్ల శైలజ 4వ తరగతి, శార్ల మంజుల, శార్ల శ్రీను 1 వ తరగతిలో గుర్తించి బడిలో చేర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ బడి బయట పిల్లలందరినీ తల్లిదండ్రులు పాఠశాలకు పంపించాలని సూచించినట్లు తెలిపారు. కాగా మండలంలో 6 నుంచి, 14, 15, 19 సంవత్సరాలలోపు పిల్లలు పాఠశాలకు వెళ్లకుండా ఉన్న వారిని గుర్తించి, సమీప పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఈ సర్వే వచ్చే ఏడాది జనవరి 10 వరకు కొనసాగనుంది.

యువతకు స్వయం ఉపాధి ఎంతో లాభసాటి

- **వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్**



నవతెలంగాణ-నెల్లికుదురు

స్వయం ఉపాధితో యువతకు ఎంతో లాభసాటి ఉంటుందని వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్ కాంగ్రెస్ జిల్లా నాయకుడులు గుగులోతు బాలాజీ నాయక్, దాసరి ప్రకాష్‌లు అన్నారు. మండలంలోని బ్రాహ్మణ కొత్త పెల్లి గ్రామంలో పేపర్ ప్లేట్స్ షాప్‌ను శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఒక ఉపాధి నేర్చుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యువకులు పెద్ద పెద్ద చదువులు చదివి ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతున్న తరుణంలో యువత ఒక మంచి మార్గాన్ని ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. యువకులు స్వయం శక్తితో ముందుకు రావడం పట్ల వారిని అభినందించారు. స్వయం శక్తితో ముందుకు రావడం పట్ల గ్రామస్తులు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపేందర్, గుగులోత్ దేవేందర్, యూత్ గ్రామ శాఖ అధ్యక్షులు పిడుగు రాము, సోమన్న, సిహెచ్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు ఆదర్శణీయం



నవతెలంగాణ-పెద్దవంగర

లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవాతరుణి సేవలు ఆదర్శణీయమని ప్రాథమిక పాఠశాల అవుతాపురం ప్రధానోపాధ్యాయుడు ఇంద్రసేనారెడ్డి అన్నారు. శుక్రవారం సేవాతరుణి సంస్థ అధ్యక్షురాలు వజినపల్లి శైలజ కుమారుడు సాత్విక్ జన్మదినాన్ని పురస్కరించుకుని పాఠశాలకు చెందిన 3వ తరగతి చదువుతున్న దివ్యాంగుడు ఆవుల శివకుమార్‌కు 7 వేల రూపాయల విలువ చేసే వీల్ చైర్ అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కళాధర్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. సేవాతరుణి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు డాక్టర్ నాగవాణి, శ్రీదేవి, విజయ, ఉపాధ్యాయులు చిరంజీవి, ప్రతిభ, పల్లె రజిత, గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, ఝాన్సీ అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

రామనుజన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి









నవతెలంగాణ-గార్ల

శ్రీనివాస రామ జన్ జీవితాన్ని నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నకుమార్ అన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రామానుజన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మంజుల, సురేందర్ రెడ్డి, రాంప్రసాద్, శోభారాణి, మాజీ హెచ్‌యం రాంప్రసాద్, గ్రామ పెద్దలు అప్పయ్య, ఈశ్వర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : లెక్కలు అంటే భయంతో కాకుండా ఇష్టంతో నేర్చుకోవాలని జయ్యారం ప్రధానోపాధ్యాయులు ఉషశ్రీ అన్నారు. శుక్రవారం మండలంలోని జయ్యారం, మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరూ గణితంలో మంచి పట్టు సాధిస్తేనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తేజోన్నత రెడ్డి, ఉపేందర్, రామ్మోహన్ రెడ్డి, నవీన్, కిషన్, ఫిరోజ్ ఖాన్, శ్రీనివాస్, రహీమున్నీసా, పీఈటీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ : జీవిత లక్ష్యాలను సాఫల్యం చేసుకోవడానికి గణితం తప్పనిసరి అని అమనగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్ల వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆమనగల్ ప్రభుత్వ పాఠశాలలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వెంకట్ రెడ్డి, గుగులోత్ సత్య శంకర్‌లు మాట్లాడుతూ గణితం పట్ల విద్యార్థుల్లో ఉన్న భయాలను తొలగించేందుకు సులువైన పద్ధతులలో వివరించేందుకు ఆటలు ఆడుకున్నట్లుగానే అందులో లెక్కలు కూడా ఇమిడి ఉంటాయని తెలియజేసేందుకు రంగవల్లుల పోటీలు ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు బలాస్టి రమేష్, భూక్య బాలాజీ, కారుపోతుల యుగంధర్, ఎం.శ్రీనివాస్, జి.అరుణ, ఎస్కే.షమీం, జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ములుగు : రామానుజన్‌ను నేటి విద్యార్థులందరూ స్ఫూర్తిగా తీసుకొని గణితంలో రాణించాలని ములుగు డీఈవో జి.పానిని పిలుపు నిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఎన్నెం విజయమ్మ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రామానుజన్ అనేక ఆవిష్కరణలను ప్రపంచ దేశాలకు అందించి భారత దేశ ఔన్నత్యాన్ని పెంచాడన్నారు. మహనీయులను ఆదర్శంగా తీసుకొని నేటి విద్యార్థులు ఉన్నత స్థానాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, అర్షం రాజు, గుల్లపల్లి సాంబయ్య, పాఠశాల ఉపాధ్యాయులు క్యాతం రాజేందర్, శిరుప సతీష్ కుమార్, పోరిక వసంత తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : రామానుజన్ జయంతిని పట్టణ కేంద్రంలో సిద్దార్థ హై స్కూల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో క్విజ్ పోటీలు, టాలెంట్ టెస్టులు, చార్టుల ద్వారా గణిత విన్యాసాలు, గణిత ప్రతిభ ప్రదర్శనలు తదితర విషయాలపై వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్, హెచ్‌ఎం ముత్తినేని జయప్రకాష్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఏ పని చేయాలన్నా లెక్కలతోనే మొదలవుతుందని, ప్రతీ ఒక్కరికి గణితం పై అవగాహన పట్టు ఉండాలని తెలిపారు.

అదేవిధంగా గణిత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి అభినందించారు. వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నెట్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ-నెల్లికుదురు

నీది,నిషి ఇంటర్నెట్ సెంటర్‌లో అన్ని రకాల సౌకర్యాలు కలిగి ఉన్నాయని దీనిని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, భారతీయ స్టేట్ బ్యాంక్ నెల్లికుదురు శాఖ మేనేజర్ పర్వతం రాజేష్, జాతీయ మాల మహానాడు రాష్ట్ర పిల్లి సుధాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన నిధి, నిషి ఇంటర్నెట్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనిట్ విలువ ప్రకారం నిబంధనల మేరకు ప్రభుత్వం రాయితీతో కూడిన రుణ సదుపాయం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, ఐబిడిఈ ధైద నరసయ్య, మాజీ జెడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు, పులి రామచంద్రు, వెన్నాకుల శ్రీనివాస్ ఆదిరెడ్డి, నాయకులు పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, పెరుమాండ్ల తిలక్ గౌడ్, బంధారపు యాదగిరి గౌడ్, వేణుధర్ రెడ్డి, వెన్నం క్రాంతి రెడ్డి, మద్ది రాజేష్ కొంపల్లి శ్రీశైలం యాదవ్ కుమ్మరి కుంట్ల మౌనేందర్, దాసరి ప్రకాష్, బొటమంచి బిక్షపతి, ప్రొప్రైటర్లు అశోద భాస్కర్, శశి కుమార్ పాల్గొన్నారు.

అఖిల పక్షం రాస్తారోకో

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలో పార్లమెంట్ నుండి ప్రతి పక్ష పార్టీల ఎంపిలను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయడమేనని అఖిలపక్షం నాయకులు కందునూరి శ్రీనివాస్, ధనియాకుల రామారావు, కట్టె బోయిన శ్రీనివాస్‌లు అన్నారు. ప్రతిపక్ష పార్టీల ఎంపిలను బీజేపీ అప్రజాస్వామిక పద్ధతులలో సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ స్థానిక నెహ్రూ సెంటర్‌లో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోలో నాయకులు గుండా వెంకటరెడ్డి, బి.నాగేశ్వరరావు, వి.వెంకటేశ్వర్లు, ఎ.సత్యవతి, బి.హతిరాం, జె.వెంకన్న, పాషా, సుందర్, అశోక్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆదివాసీల సమస్యలను పరిష్కరించాలి

- **మంత్రులకు వినతిపత్రం అందజేసిన ఆదివాసీ జేఏసీ**



నవతెలంగాణ-గూడూరు

తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీల సమస్యలపై జేఏసీ నాయకులు దాట్ల నాగేశ్వరరావు, జేఏసీ చైర్మన్ ఏఎస్పి జాతీయ అధ్యక్షులు ఈసం సుధాకర్, జేఏసీ కన్వీనర్ తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు హైదరాబాదులో శుక్రవారం రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యలను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాలు అందజేశారు. కొత్త ప్రభుత్వంలో కొలువైన మంత్రిలను ఎమ్మెల్యేలను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఐదవ షెడ్యూలు ఏజెన్సీ ప్రాంతంలోని నెలకొని ఉన్నటువంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఏజెన్సీ ప్రాంతంలోని జీవో నెంబర్ 3తో పాటు 29 ప్రభుత్వ శాఖలలోని జీవోలను చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని, కుంటుపడిన ఐటీడీఏలకు నిధులు కేటాయించి షెడ్యూలు ఏరియాలోని ఆదివాసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని, ఆదివాసి గిరిజన విద్యాసంస్థలను అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ, ఏఎస్పి జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వరరావు, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు జేఏసీ కన్వీనర్ ఈసం సుధాకర్, ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు పొడుగు శ్రీనాథ్, తుడుం దెబ్బ అడ్వైజర్ కల్తీ వీరస్వామి, తుడుందెబ్బ వ్యవస్థాపక సభ్యులు ఆల్లెం కోటి, తుడుం దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గోగ్గల రామస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడిగ నాగేశ్వరరావు దొర, రాష్ట్ర కార్యదర్శి తాటి మధు, హై కోర్ట్ అడ్వకేట్ వాసం ఆనంద్ కుమార్, ప్రచార కార్యదర్శి బొల్లి సారయ్య, లింగాల కిరణ్, గోగ్గల నారాయణలు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

నవతెలంగాణ-గార్ల



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరగాల్సిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి సభ్యులు గైర్హాజరుతో కోరం పూర్తికాక సమావేశం వాయిదా పడినట్లు ఎంపీపీ మూడ్ శివాజీ చౌహాన్ తెలిపారు. మండల పరిధిలోని 11మంది ఎంపీటీసీల గాను ఎంపీపీ శివాజీ చౌహన్, సీతంపేట ఎంపీటీసీ గుండెబోయిన నాగమణి మాత్రమే హాజరు కాక, మిగతా తొమ్మిది మంది సభ్యులు హాజరు కాకపోవడంతో సమావేశం వాయిదా పడినట్లు తెలిపారు. కాగ సర్పంచ్‌లకు చివరి సమావేశంగా భావిస్తున్న ఈ సర్వసభ్య సమావేశం కోరం పూర్తి కాక వాయిదాపడటంతో సర్పంచ్‌లు అసంతృప్తితో సమావేశ మందిరం నుండి వెనుదిరిగి పోయారు. ఈ సమావేశానికి ఎంపీడీవో రవీందర్, తహసీల్దార్ స్వాతి బిందు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జనపరెడ్డి కృష్ణవేణికి ఘన సన్మానం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఫార్మసి కళాశాలలో కొత్తగా బోర్డు ఆఫ్ స్టడీ చైర్ పర్సన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జానపద రెడ్డి కృష్ణవేణికి ఆచార్య బృంద, విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈసన్మాన కార్యక్రమంలో ప్రొఫెసర్ ప్రసాద్, ప్రొఫెసర్ నరసింహారెడ్డి, ప్రొఫెసర్ సమ్మయ్య, డాక్టర్ నాగరాజు, డాక్టర్ స్వరూప, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సూర్య నారాయణ, డాక్టర్ భాగ్య, డాక్టర్ సుజాత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



పసుపు పంటపై రైతులకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని ఏనుగల్లు క్లస్టర్ రైతు వేదిక లో శుక్రవారం స్పైసెస్ బోర్డ్ వారు రైతులకు పసుపు పంట దిగుబడి మరియు క్వాలిటీ పరామీటర్స్ గురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా స్పైసెస్ బోర్డ్ డైరెక్టర్ విజీశ్న, ట్రైనర్ ఉపేందర్ రెడ్డి పసుపు పంట రైతులు యాజమాన్య పద్ధతులలో మెళుకువలు, అదే విధంగా ఎఫ్‌పిఓ వున్నట్లయితే సబ్సిడీ కూడా ఉంటుందని రైతులకు తెలిపారు. ఈకార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ సుష్మిత, వ్యవసాయ విస్తరణ అధికారి సౌరపు రాకేష్, ఉప సర్పంచ్ పెండ్లి రమేష్, ఎంపిటిసి కోల మల్లయ్య, ఆత్మ డైరెక్టర్ కుమారస్వామి, గ్రామ పెద్దలు టి.భాస్కర్‌రావు, సాంబారు లింగమూర్తి, గూడ నరేందర్, మాసాని వెంకట్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు దివ్యాంగులకు, వయోవృద్ధులకు ప్రత్యేక ప్రజావాణి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్ జిల్లా కలెక్టర్ వరంగల్ ఆదేశానుసారం జిల్లాలోని ప్రతి నాలుగవ శనివారం దివ్యాంగులకు, వయోవృద్ధులకు ప్రత్యేక ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖఅధికారి ఎం.శారద ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున నేడు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు జిల్లా స్పెషల్ గ్రీవెన్స్ నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

పన్నుల వసూళ్లలో చంద్రయ్యపల్లి ఆదర్శం



నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామం ఇంటి పన్నులు 100 శాతం వసూలు చేసి మండలంలోని అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలుచింది, సందర్భంగా సర్పంచ్ ఆకుల స్రవంతి రుద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు ఇంటి పన్నులు, నల్ల పన్నులు నూరు శాతం కట్టి గ్రామ అభివృద్ధికి సహరించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. మీ సహకారం ఇలానే ఉంటే చంద్రయ్యపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ వేణు, సభ్యులు సమ్మయ్య, ఓదేలు, బుచ్చయ్య దామోదర్, హరికృష్ణ, మనోజ్, ఐలయ్య, అంజత్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని కల్లెడ గ్రామంలో ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన ముంజాల సమ్మయ్య దశదిన కార్యక్రమానికి శుక్రవారం కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ మతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సమ్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురుకోళ్ల రమేష్, జిల్లా కుమార్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఎస్పీఆర్‌లో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ శివారులోని ఎస్పీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ 186వ జన్మదినం సందర్భంగా 'మ్యాథమిటిక్స్ డేను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గాంశెట్టి జగన్ మోహన్ మాట్లాడుతూ విద్యార్థులకు రామానుజర్ గొప్పతనం వివరిస్తూ వివిధ కార్యమాలను నిర్వహించారు. టాలంట్ టెస్ట్, మ్యాజిక్ స్క్వేర్, ట్రెయిన్ టీజర్, గుర్తుల గుర్తింపు జూనియర్, సీనియర్ విభాగాలలో విడివిడిగా క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో గణిత శాస్త్రం యొక్క ప్రాముఖ్యత, ఉపయోగాల గురించి ఉపాధ్యాయులు, బుర్రకథ రూపంలో విద్యార్థుల ప్రదర్శన ఎంతగానో ఆకర్షించింది. పాఠశాలలోని విద్యార్థులచే రామానుజన్ నెంబర్ అయిన 1729 యొక్క ప్రాముఖ్యతను తెలుపడంతో పాటు విద్యార్థులచే నెంబర్ ను ప్రదర్శించారు. వివిధ విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు వారికి ఉపయోగ కర మైన మంచి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శేషగిరి రావు మాట్లాడుతూ రామానుజన్ గణితశాస్త్ర అభివృద్ధికి చేపట్టిన విషయాలను వివరించారు. ఉపాధ్యాయులు, విధ్యార్థిని విద్యార్థులందరిని అభినందించినారు.

తేజస్వి పాఠశాలలో..

హన్మకొండ జిల్లా హసన్‌పర్తిలోని తేజస్వీ పాఠశాలలో భారత గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజం పుట్టిన రోజు "శతాతయ గణిత శాస్త్ర దినోత్సవం" సందర్భంగా గణిత వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్లు బి.గోవర్ధన్ రెడ్డి, డి.ప్రభాకర్ రెడ్డిలు ముఖ్యతిథులుగా హాజరైన శ్రీనివాస రామానుజం గారి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈసందర్భంగా బి.గవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న అంతర్గత జ్ఞానాన్ని వెలికి తీయడానికి ఈగణితశాస్త్ర వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసామన్నారు. డి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల చిన్నప్పటి నుండి గణితశాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. అనంతరం గణిత వాస్తు వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో 40 ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. అనంతరంవిద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయిని బృందం పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు































నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గణిత శాస్త్ర మేధావి మన భారతదేశానికి చెందిన గణిత శాస్త్ర నిపుణులైన శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన జయంతి డిసెంబర్ 22ను ప్రతి సంవత్సరం 'జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం'గా జరుపుకుంటున్న సందర్భంగా నగరంలోని కేయూసీరోడ్ గల ఏకశిల హై స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకశిల ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు తమ మేధాశక్తి కి పదును పెట్టి ప్రదర్శించిన గణిత శాస్త్రానికి సంబంధించిన పలు రకాల ఎగ్జిబిట్స్ ఛార్ట్స్ అందరిని ఆకర్శించాయి. ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, ఉపాధ్యాయులు అశోక్ కుమార్, శ్రీకాంత్, రణదీర్, సుహాసిని, లక్ష్మి, వేణుగోపాలస్వామి, కర్ణాకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మకూరు:

మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో ఆవరణ లో శుక్రవారం హెచ్ఎం పి.నిర్మల కుమారి అధ్యక్షతన జాతీయ గణిత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గణితమేళా నిర్వహించి విద్యార్థులు తయారు చేసిన గణితముల ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిత దేవి, వేమారెడ్డి, రాజమణి, గ్రేసమ్మ, సుజాత, సమత, జోసెఫిన్ రాజు విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

పరకాల:

గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస్ రామానుజన్ జయంతి వేడుకలను పట్టణం, మండలంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని శారద పాఠశాలలో, కళాశాలలో శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమానులేసి ఘన నివాళులు అర్పించారు .అనంతరం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శారద స్కూల్ కరస్పాండెంట్ మార్క సత్యనారాయణ గౌడ్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ ఇందిరా, జయశ్రీ, ఓదెలు ,అశోక్, సంజయ్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేలేరు:

మండలంలోని వివిధ పాఠశాలలు జడ్పిహెచ్ఎస్ వేలేరు, ఎర్రబెల్లి, ఎంపీపీఎస్ వేలేరు, ఎర్రబెల్లి తదితర పాఠశాలలతో పాటు మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత శాస్త్ర మెలకువలు తెలిపే వివిద ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, రాజేందర్, మన్మోహన్, మూల రాధిక, వెంకటేశ్వర్లు, కోటేశ్వర్, ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ:

హనుమకొండ, వడ్డేపల్లి, పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాలలో గణిత శాఖ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన శుక్రవారం గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ గణిత ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీన్ ఆఫ్ సైన్సెస్ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్ కేయు ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి మాట్లాడుతూ రామానుజన్ గణితానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.సుహాసిని, డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ బి.పార్వతి, డాక్టర్ బి.మాధవి, ఐ.మంగమ్మ, టి.శిల్పా, విద్యార్థినిలు పాల్గొన్నారు.

శాయంపేట:

గణిత శాస్త్రాన్ని జీవితానికి అనువదించిన గొప్ప మేధావి శ్రీనివాస రామానుజన్ అని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మోతే రాజకుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంజె బి పి లో శుక్రవారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని గణిత శాస్త్ర విభాగానికి చెందిన ఎగ్జిబిట్లను విద్యార్థులు ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ఏటీపీ కవిత, డిప్యూటీ వార్డెన్ నిర్మల, గణిత శాస్త్ర విభాగం ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. నవోదయ పాఠశాలలో మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వాతి, ప్రసూన, జయ, సౌమ్య, సంధ్య, సుమలత, మాధవీ, ఐశ్వర్య, సందీప్, శివ, వెంకట్ పాల్గొన్నారు.

దామెర:

దామెరలోని ఏకశిలా ప్రేమ్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి విద్యార్థులకు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏకశిలా విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి పాల్గొని శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, ఇంచార్జ్ నవీన్, ఉపాధ్యాయులు సుధాకర్, లావణ్య, నాగరాజు, హరీష్, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్వతగిరి:

మండల కేంద్రంలోని విజ్ డం పాఠశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు, విద్యార్థులు తయారు చేసిన గణిత నమూనాలు ప్రదర్శించి గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్ మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ మహనీయుడు శ్రీనివాస రామానుజన్ అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు స్రవంతి, సాహిత్య, శ్రీలేఖ, డైరెక్టర్లు సుధాకర్, శ్రీనివాస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణిత శాస్త్రం పట్ల భయాందోనలు వద్దు

విద్యార్థులు గణిత శాస్త్రం పట్ల భయాందో నలు పెట్టుకోవద్దని అర్థం చేసుకుంటే ఎంతో సులభమని లయోలా హైస్కూల్ కరస్పాండెంట్ చంపకవల్లి అన్నారు.మండల కేంద్రం లోని లయోల హైస్కూల్ లో శుక్రవారం ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో విద్యార్థులు వివిధ సబ్జెక్ట్ లకి సంబంధించిన ఎగ్జిబిట్ లను ప్రదర్శనలో ఉంచారు. విద్యార్థుల తల్లదండ్రులు వాటిని తిలకించి తమ పిల్లల ప్రతిభను చూసి మురిసిపోయారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని తల్లిదండ్రులు అభినందించారు.

మట్టెవాడ:

గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజం పుట్టినరోజు సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని శుక్రవారం ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. దండపంతుల రామ్మూర్తి శర్మ అధ్యక్షతన జరిగిన గణిత దినోత్సవ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన 140 మంది విద్యార్థులు, 70 గణిత ప్రాజెక్టులు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. గణిత ప్రాజెక్టులు ప్రదర్శించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రం, జ్ఞాపికలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షురాలు గంగు రాధారాణి, మంజుల, అభినయ్, హబీబ్ జిలాని, బి.ప్రసాద్, అన్వారి, కె.సంధ్యారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్టాండర్డ్ లో

కాశిబుగ:

శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా శుక్రవారం కాశిబుగ్గలోని స్టాండర్డ్ హైస్కూల్ లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులు 66 గణిత ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాంచనపల్లి కృష్ణాకర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికి ప్రతి సంవత్సరం గణిత దినోత్సవంలో గణిత ప్రదర్శనలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమలత, శ్రీనివాస్, రమేష్, స్వప్న, సుష్మ, ప్రియాంక, రజిత, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యసాధనలో గణితశాస్త్రం అత్యంత కీలకం

జీవిత లక్ష్యసాధనలో గణిత శాస్త్రం అత్యంత కీలకమని బాలజ్యోతి హైస్కూల్ కరస్పాండెంట్ పొన్నోజు చక్రపాణి అన్నారు. గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ వివేకానంద కాలనీలో శుక్రవారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలజ్యోతి హైస్కూల్ లో 7,8,9వ తరగతుల విద్యార్థులచే గణిత నమూనాలను తయారు చేయించి ప్రదర్శించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పొన్నోజు చక్రపాణి మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజం గర్వించదగ్గ పౌరులుగా ఎదగడానికి గణిత శాస్త్ర అభ్యాసనం ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పొన్నోజు దేవిక, గణిత శాస్త్ర అధ్యాపకులు ఎండి అక్రమ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి:

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల, కారుణ్య జ్యోతి హై స్కూల్ లో గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కారుణ్య జ్యోతి కరస్పాండెంట్ మరియాదాసు, గణిత ఉపాధ్యాయులు పద్మజ, కుమారస్వామి, అజయ్ బాబు, సాంబమూర్తి, రమ, జీవన ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాగ్దేవిలో ఘనంగా గణిత దినోత్సవం

సంగెం:

భారతదేశ ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణితదినోత్సవాన్ని బొల్లికుంటలోని వాగ్దేవి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో బీఎస్‌హెచ్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన జీవిత చరిత్రను, నిజజీవితంలో గణిత ప్రాముఖ్యతను విద్యార్థులకు అధ్యాపకులు తెలియచేసారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రకాష్, వైస్‌ప్రిన్సిపాల్ తిరుపతిరావు, గణిత విభాగ అధిపతి డాక్టర్ షఫీ, అధ్యాపకులు ప్రసాద్, శ్రీనివాస్, సంతోష్, వేణు, సురేందర్, యాకయ్య, అనూష, శిరీష, ఉమ, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిజ జీవితంలో గణిత శాస్త్రం ఎంతో ప్రాధాన్యత

నర్సంపేట:

నిజ జీవితంలో గణిత శాస్త్రం ఎంతో ప్రధాన్యతనిస్తుందని మథర్స్ ల్యాండ్ హైస్కూల్ చైర్మన్ పి.రమేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మథర్స్ ల్యాండ్ హైస్కూల్‌లో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత శాస్త్ర దినోత్సవాన్ని నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.విద్యార్థులు గణిత శాస్త్ర మోడల్స్‌లను అద్భుతంగా ప్రదర్శించారు. పలు మోడల్స్‌తో గణిత శాస్త్రంలో పరిష్కారాలు చూపి ప్రతిభను కనపర్చారు. అనంతరం కార్యక్రమంలో రమేష్ మాట్లాడుతూ గణిత శాస్త్రంలో విశేష ప్రతిభను కనపర్చి శ్రీనివాస రామానుజన్ భారత దేశ ప్రతిష్టను ప్రపంచానికి చాటారని కొనియాడారు. విద్యార్థులు గణిత శాస్త్రంలో ప్రతిభను చాటి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలలో స్థిరపడాలని సూచించారు. మోడల్స్ ప్రదర్శనలో ప్రతిభను కనపర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాలు పీ.నవిత, ఉపాధ్యాయెఉలు కే.దామోదర్, బీ.సుధాకర్ రెడ్డి, కే.చంద్రమౌళి, టీ.మట్యా బీ.శివకృష్ణ, కే.కిరణ్, స్పందన, ముస్తాక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ :

ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞులు శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నెక్కొండ మండలంలోని ఆయా పాఠశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సెయింట్ థెరిస్సా హైస్కూల్లో గణిత దినోత్సవం పురస్కరించుకుని పాఠశాల కరస్పాండెంట్ చల్లా యాకూబ్ రెడ్డి, డైరెక్టర్ చల్లా మమతారెడ్డి లు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, దేవేందర్, రమేష్, సుధాకర్, లావణ్య, రమ్య ప్రశాంతి, పిఈటి రఘు పాల్గొన్నారు. మండలంలోని అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.రవీందర్ అధ్యక్షతన గణిత ఉపాధ్యాయులు టి.రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్, గీత, యాకయ్య, భూలక్ష్మి, శ్యామ్ సుందర్, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.